నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం డిసెంబర్ 5, 2024

అభివద్ధి పనుల్లో పురోగతి అవసరం

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివద్ధి పనులలో పురోగతి అవసరమని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీ రింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా వివిధ డివిజన్ లలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఏఈల వారిగా సమీక్షించిన మేయర్ పనులు కొనసాగే క్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను పరీక్షించి నిర్దేశిత నిర్మాణ ప్రమాణాలను పాటించేలా చూడాలని నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసేలా గుత్తేదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాస్, మహేందర్,సంతోష్‌బాబు, డిఈలు కార్తీక్ రెడ్డి, రవికిరణ్, కష్ణమోహన్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రజాపాలన వేడుకలలో భాగంగా బుధవారం 37వ డివిజన్ లో పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ హాజరై మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఖిలా వరంగల్‌లోని రాతికోట శిల్పాలు, శంభునిగుడి ప్రాంతాలలో ప్రజలతో కలిసి ప్లాస్టిక్ ఏరి రోడ్లను శుభ్రపరిచినట్లు తెలిఆపరు.కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సుధా స్థానిక కాంగ్రెస్ నాయకులు చందర్, వీరన్న, రాంబాబు, ప్రతాప్, క్రాంతి, రాజు మునిసిపల్ సిబ్బంది రవిరాజా, హరినాథ్, కార్తీక్, రవి, రాజు, దశరథ్, ప్రసాద్, వైద్య సిబ్బంది రాణి, మదన్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కాశిబుగ్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బిల్ల శివకుమార్ అన్నారు. ఈమేరకు బుధవారం కాశిబుగ్గ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బిల్లా శివకుమార్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా కేశబోయిన దేవేందర్, ఉపాధ్యక్షునిగా గౌరబోయిన తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కూరాకుల చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా ఇప్ప శ్రీనివాస్, కోశాధికారిగా సంగినేని వేణుగోపాల్, కేశబోయిన పవన్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అపరిచితుల నుండి వచ్చే ఫోన్లపై అప్రమత్తంగా ఉండాలి

స్పెషల్ బ్రాంచ్ అధికారి డి.సదానందం

నవతెలంగాణ-పర్వతగిరి

అపరిచితుల నుండి వచ్చే ఫోన్ల పై అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ బ్రాంచ్ పర్వత గిరి మండల అధికారి డి.సదానందం సైబర్ క్రైమ్ పోలీసుల హెచ్చరిక మేరకు బుధవారం ఆయన మీడియాకు తెలిపారు.అపరిచితుల నుంచి వచ్చే ఫోన్‌లపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా 94777 455913, 37127913091, 56322553736, 37052529259, 255901130460 ఇలాంటి నంబర్లతో ఫోన్ వస్తే లిఫ్ట్ చేయవద్దని చెప్పారు. ప్రధానంగా 371 (లాత్వియా), 375 (బెలారస్), 381 (సెర్బియా), 563 (లోవా), 370 (లిథువేనియా), 255 (టాంజానియా) వంటి కోడ్‌లతో మొదలయ్యే నంబరుతో రింగ్ చేసి ఎత్తిన తర్వాత హ్యాంగ్ చేస్తారన్నారు. తిరిగి ఫోన్ చేస్తే కాంటాక్ట్ జాబితాతో పాటు బ్యాంకు, క్రెడిట్ కార్డు ఇతర వివరాలు మూడు సెకన్లలో కాపీ చేసుకునే ప్రమాదం ఉందని ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

బాక్సర్ చందనకు సన్మానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎల్బీనగర్‌లోని శ్రీమేధా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడి యట్ రెండో సంవత్సరం చదువుతున్న బాక్సర్ చందనను పాఠశాల బృందం బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వీరన్న గౌడ్, డైరెక్టర్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బాక్సర్ పోటీలలో చందన పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



లిబరేషన్ పార్టీ కరీమాబాద్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ కాశిబుగ్గ

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కరీమాబాద్ ఏరియా కమిటీని బుధవారం ఆపార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి అధ్యక్షతన ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిబరేషన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా హనుమకొండ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కరీమాబాద్ ఏరియా నూతన కమిటీ కార్యదర్శిగా గున్నాల ప్రభాకర్‌తో పాటు మరో 31మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కరీమాబాద్ ఏరియా కమిటీ నుండి జిల్లా కమిటీలోకి గున్నాల ప్రభాకర్, మొహమ్మద్ జుబేదా, మూడేళ్ల ఉపేందర్, అప్పాజీ వాణి, సాజియా, షేక్ ఇస్మాయిల్, మేకల సరితను ఎన్నుకున్నారు.



ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-వరంగల్

పోచమైదాన్ జంక్షన్లో ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎస్‌పి పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద,మధ్య తరగతి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, రెండు వందల గజాలలో నాలుగు గదుల ఇల్లు సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్‌లకు, తహశీల్దార్ల వినతిపత్రాలు అందించగా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో నాలుగురోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేపట్టినట్టు పేర్కొన్నారు. లే నిరాహారదీక్షలో జిల్లా అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు సిలివేరు రవి, జిల్లా కార్యదర్శి గాదె పూర్ణచందర్, కోశాధికారి రొడ్డ మురళీకృష్ణ, కార్యదర్శి సంగాల శివకృష్ణ, పాలకుర్తి కన్వీనర్ బూడిద సునీల్, చెన్నారావు పేట మండల కన్వీనర్ అలువాల శ్రీనివాస్, రాయపర్తి కన్వీనర్ గారె వెంకట స్వామి, వర్ధన్నపేట మండల కన్వీనర్ బర్ల నగేష్,మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



మృదేహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది నివాళ్లు



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కొత్తూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ భాషబోయిన చంద్రయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రోత్సహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంఈవో జి.లింగారెడ్డి



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహక పథకాలను అందిస్తుందని వాటిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి తెలిపారు. మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సి) లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బహుమతులను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం ప్రోత్సాహ పథకాలు ఇస్తుందని, వాటిని విద్యార్థులు వారి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, ఐఈ ఆర్పి గై అశోక్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ శిల్ప, సీసీఓ గారే జయరాజ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18 వేల వేతనం చెల్లించాలి

ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-వరంగల్

ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం చెల్లించాలని ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీ యూ అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు రూ. 18వేలు చెల్లించడంతో పాటు, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, లెప్రసి, పల్స్ పోలియో, టీబీ, బకాయి పారితోషికాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు గత 20 ఏళ్ల గా పనిచేస్తున్నారని, వీరు మాతా శిశు మరణాల రేటు తగ్గించడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారనీ తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య వ్యవస్థకు మధ్య వారధిగా పని చేస్తున్నారని అయినా ప్రభుత్వం వీరి సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఆశాలు కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలు కాదని, వీరికి సీఎం అధికారంలోకి వచ్చేముందు వేతనం 18వేలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆశాల రిప్రజెంటేషన్ కలెక్టర్ కి అంద జేశారు. పై సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఆశల సమస్యలను తీసుకెళ్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి, ఆశా జిల్లా కార్యదర్శి చైతన్య నాయ కులు కళ్యా ణి, సుజాత, రజిని, కవిత, మల్లీశ్వరి, రమ, మాధ వి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 6వరకు సర్వే, నమోదు ప్రక్రియ పూర్తి

కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్

నవతెలంగాణ వరంగల్

గత నెల 6 న సమగ్ర కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమై, డిసెంబర్ 6న ముగిస్తుందని కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ అన్నారు. బుధ వారం డిప్యూటీ కమిషనర్ రవీందర్ 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ 'ఒక ఫారంలోని వివరాలను కంప్యూటర్లో నమోదు చేస్తే రూ.30 ఇస్తున్నారు. ఒక్కొక్కరికి సుమారుగా 30దరఖాస్తులు అందజేస్తున్నారు. ఉదయం 9:30గంటల నుండి రాత్రి 8గంటల వరకు డాటా ఎంట్రీ చేస్తున్నారు. హనుమకొండ పరిధిలో నక్కలగుట్ట సర్కిల్ ఆఫీస్, కిట్స్, సీ డీ సీ, తాళ్ల పద్మావతి కళాశాల, ఎస్సార్ బాలసముద్రం ఎస్వీఎస్ కళాశాలలో డాటా ఎంట్రీ చేస్తున్నారు. నమోదు చేయుటకు కాజీపేట సర్కిల్ పరిధిలో 974మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను తీసుకున్నామన్నారు'. 97మంది సూపర్వైజర్స్, ఆరుగురు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఒక ఆర్ ఓ, ఒక డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. హనుమకొండలో సుమారుగా లక్ష యాభై వేల ఇల్లు ఉండగా అందులో 1,07,629 దరఖాస్తులు వచ్చినవి. దాదాపు 29వేల ఇండ్లు వ్యాపారానికి సంబంధించినవి కాగా మరికొన్ని శిథిలమైన స్థితిలో ఉన్నాయి. 6వేల ఇండ్లు సమాచారం ఇవ్వడానికి సంకోచించడంతో వారి నుండి సమాచారం ఏమ్యునేటర్లు తీసుకోలేదు. 7వేల ఇండ్ల వారు సొంత గ్రామాలలో ఇచ్చామని తెలిపారు. 5600ఇండ్లు డోర్ లాక్ వేయడంతో వారి నుండి సమాచారం అందలేదనీ పేర్కొన్నారు. హనుమ కొండకు వచ్చిన కులగనన సర్వే దరఖాస్తులు 1, 07,629 వచ్చిన దరఖాస్తులలో బుధవారం వరకు 95 వేలు దరఖాస్తు ఫామ్ లోని సర్వే వివరాలను కంప్యూటర్లో నమోదు చేశారు. మిగతా 12,629 దరఖా స్తులను నమోదు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికీ సమాచారం సేకరించని ఇళ్ల వద్దకు ఎనిమినేటర్లు వెళ్తున్నారు. ఈ నెల ఆరో తారీకు వరకు డాటా ఎంట్రీ కూడా దాదాపుగా పూర్తికా వస్తుందని తెలిపారు.



పెరటి కోళ్ల పెంపుతో అదనపు ఆదాయం

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయి కిరణ్

నవతెలంగాణ-పర్వతగిరి

పెరటి కోళ్లతో అదనపు ఆదాయం పొందవచ్చని కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్ తెలిపారు. పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి గిరిజన ఉప ప్రణాళిక కింద పర్వతగిరి మండలంలోని కమ్మలకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 70రైతులకు, నెక్కొండ మండలంలోని గేట్‌పల్లి తండాలోని 20మంది రైతులకు పెరటిలో పెంచుకోవడానికి అనువైన ఆరు వారాల రాజశ్రీ కోళ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, పీవీ నరసింహారావు మాట్లాడుతూ ఇంటి ఆవరణంలో పెంచుకొనడానికి వీలైన రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందన్నారు. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుక్కలు, పిల్లులు, జంతువుల నుంచి కాపాడుకోవడానికి అనుకూలంగా వీటిల్లో కాళ్లు పొడవుగా ఉంటాయని తెలిపారు. వీటి ద్వారా వచ్చిన గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించుకొని కూడా పెంచుకోవచ్చని చెప్పారు. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ కె.రాజు మాట్లాడుతూ రాజశ్రీ కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం లభిస్తుందని, రైతులందరూ కోళ్లను జాగ్రత్తగా పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేశ్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



వెంకటపాలెం చెరువు తూము షెట్టర్ ధ్వంసం

వృథాగా పోతున్న నీరు పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉండే వెంకటపాలెం చెరువు తూము షెట్టర్‌ను గుర్తుతెలియని వారు ధ్వంసం చేశారు. తూమును ధ్వంసం చేయడంతో చెరువులోని నీరంతా వృథాగా పారుతుంది. కొన్నేండ్లుగా వెంకటపాలెం చెరువు ధ్వంసం అవుతూ చెరువులు నీటిని వృథాగా పోయేటట్లు చేస్తున్నారు. అయితే చెరువులో నీరు ఎక్కువగా ఉండడంతో చేపలు చిక్కడం లేదని చేపలు పట్టే జాలర్లు తీస్తున్నట్లు పలువురి ఆయకట్టు రైతుల అనుమానం. చెరువులను ఎప్పటికప్పుడు అధికారులు సందర్శించి మరమ్మత్తులు చేపించి చెరువు నీటిని వృథాగా పోకుండా వేసవిలో యాసంగి సాగుకు నీరు అందే విధంగా చూడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే మండలంలోని చెరువు శిఖం భూములను ఆయకట్టు రైతులు ఆక్రమించుకొని సాగు చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి చెరువు తూములను మరమ్మత్తు చేయించి మండలంలోని చెరువు శిఖం భూములలో చెరువు హద్దులను నిర్మించాలని ప్రజలు కోరురుతున్నారు. చెరువుల నీరు వధాగా పోవడంతో వేసవిలో యాసింగి పంటలకు సరిగా నీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉంది. నీటిని వధాగా పోకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవక్షించి సంరక్షించాలని రైతులు కోరుతున్నారు.



కస్తూర్బా పాఠశాలలో ఏఎంఓ ఆకస్మిక తనిఖీ

-మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గల కస్తూరిబా బాలికల పాఠశాలను బుధవారం మధ్యాహ్నం ఏఎంఓ సజన తేజ, ఎంఈఓ శ్రీదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా.. పాఠశాల యజమాన్యం విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. ఆహార పదార్థాలు నిల్వ వచ్చే స్టోర్ రూమ్‌ని పరిశీలించి పరిశుభ్ర ప్రదేశాలలో నిల్వ ఉంచాలని సూచించారు. విద్యార్థులకు న్యాయమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలను అందించాలని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని, విద్యార్థుల అభ్యున్నతి నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. పదో తరగతి ఫలితాలలో పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపించాలని ఆదేశించారు. వారి వెంట ప్రత్యేక అధికారి మేనక, సిపిఆర్ శ్రీనివాస్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం తదితర విద్యార్థులు ఉన్నారు.



విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 145మంది విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయుడు వంగర లక్ష్మణ ఆధ్వర్యంలో ఎంఈఓ రత్నమాల, హెచ్ఎం రంగారావు విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వంగర లక్ష్మణ్ బాల్యమిత్రులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ జుత్తి కిరణ్‌ప్రసాద్ సహకారంతో నెక్కొండ హైస్కూల్లో చదువుతున్న 145మంది విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల, ప్రధానోపాధ్యాయులు రంగారావులు విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జ్‌లు, స్టేషనరీ మెటీరియల్ అందజేశారు. మండల విద్యాధికారి రత్నమాల మాట్లా డుతూ లక్ష్మణ్ మిత్రు డు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ అందించడంతో విద్యార్థులలో క్రమ శిక్షణ అలవడు తుందని, చదువు పట్ల శ్రద్ధ వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇక్బాల్, శ్రీదేవి, వినయ్ కుమార్, ఇమ్మానియేల్, నర్సయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్, రంజితకుమార్, భారతి, మాలతి పాల్గొన్నారు.



మోడల్ స్కూల్‌లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం ఆయన పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సౌకర్యాలను పాఠశాల ప్రిన్సిపాల్‌ని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఫుడ్ పట్ల జాగ్రత్త వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నియోజకవర్గ, మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

సీఈఓ సురేష్‌కు సొసైటీ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సిఈఓగా విధులు నిర్వర్తిస్తున్న చింతకాయల సురేష్ గత కొన్ని రోజులుగా కీడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొంది వరంగల్ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్ బుధవారం నేరుగా తన ఇంటికి వెళ్లి సురేష్‌ను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

మండల ఎస్.ఎస్.ఏ జాక్ ప్రెసిడెంట్ నర్మెట్ట యాదగిరి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులరెట్యజ్ చేయాలనీ ఎస్.ఎస్. ఏ అధ్యక్షులు యాదగిరి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి. కార్యాలయంలో మండల సమగ్రశిక్షా అభియాన్ జాక్ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం మండలవిద్యాశాఖాధికారి బైరి సరళకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జాక్ ప్రెసిడెంట్ యాదగిరి మాట్లాడుతూ సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్, ఉద్యోగికి జీవిత బీమా,ఆరోగ్య బీమా లను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 6,7 తేదీలలో జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తామన్నారు.అప్పటికి ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రానిపక్షంలో ఈ నెల 9 నుండి సమ్మె చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల జాక్ జనరల్ సెక్రటరీ పోరిక సుజాత, ఎస్.ఎస్.ఏ.జాక్ సభ్యులు స్వప్న, అశోక్, సంపత్, స్వామి, బాలు, శిల్ప, ఇందిరా, ఉమా, సరితా, భార్గవి, స్వప్న, కమలా, సుమలత, రాజ్యాలక్ష్మి, పల్లవి, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏడీఏ



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏడీఏ మోహన్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలన్నారు. అనంతరం కొందరు రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తేమ శాతం 15నుండి 17వరకు పెంచాలని ఏడిఏకు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ గోపాల్‌రెడ్డి, సెంటర్ ఇంచార్జి మహమ్మద్ సలీం, అడుప ప్రదీప్, సిద్ద చిరంజీవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ఐక్యతకు కృషి చేస్తా

మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్నురాములు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని, మాదిగల ఐక్యత కోసం కృషి చేస్తానని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల హైదరాబాదులో జరిగిన కమిటీలో నియమితులైన జన్ను రాములును ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాదిగల ఐక్యత కోసం నిరంతరం కషి చేస్తానని ఏబీసీడీ వర్గీకరణ అమలయ్యే వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తానన్నారు.కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
నమస్తే తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | డిసెంబర్ 05, 2024 | www.navatelangana.com

కేంద్రం బీసీల లెక్కలు తేల్చాల్సిందే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి లెక్కతేల్చాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బీసీ కులగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న మహాధర్నాకు తరలివెళుతున్న బీసీవిద్యార్థి సంఘంనాయకులను కాజీపేట్ రైల్వేస్టేషన్‌లో వేణుగోపాల్‌గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం త్వరలో చేపడుతున్న జనాభా లెక్కల్లో బీసీల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.దేశంలో సగభా గానికి పైన ఉన్న బీసీలకు గణాంకాలులేని కారణంగా విద్య, ఉద్యోగ,రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడి పోతున్నార న్నారు. కేంద్రం ఖచ్చితంగా బీసీల లెక్కలు తీయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజుగౌడ్, బొస్కనాగరాజు, ముత్యాల సాయిగౌడ్, శ్రీకాంత్, మహేందర్, మహేష్, వినోద్, సాయి వరుణ్, అనిల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలో బుధవారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఎంఈఓ చదువుల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు పరుగుపందెం, కుర్చీ పరుగు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను విజేతలతోపాటు మిగతా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్రశిక్షద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ, రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్‌లపై వివరించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ సుమన్, సీఆర్పీలు పబ్బురాజు, మర్రి రవికుమార్, సీఓ సురేష్, మెసెంజర్ నరసింగం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-వేలేరు

పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం జిల్లా కేంద్రంలో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించనున్న రిలే నిరసన దీక్షలకు, ఈ నెల 9 నుండి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్. అనిల్ కుమార్, నన్నెబోయిన తిరుపతిలు తెలిపారు. ఎస్ఎస్ఏలో ఉద్యోగులకు కనీస వేతనచట్టం అమలుకావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నప్పటికీ, పనికి తగిన వేతనం, ఉద్యోగ భద్రత లభించకపోవడంతో ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా సమ్మెను నివారించడానికి సీఎం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైంస్కేలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె విజయవంతానికి టిపిటిఎఫ్ మండల, జిల్లా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

వరంగల్ వైద్యులకు బెస్ట్ హెల్త్‌కేర్ జాతీయ అవార్డులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఈనెల 1న ముంబైలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ వైద్యులు ఆసియా బెస్ట్‌హెల్త్ కేర్ జాతీయ అవార్డులు అందుకున్నారు. వివిధ స్పెషాలిటీలలో 250కి పైగా నామినేషన్లలో 61 మంది సభ్యులు మాత్రమే అవార్డులను అందుకున్నారు. పీడియాట్రిక్ స్పెషాలిటీ నుండి వరంగల్ నుండి కేవలం 4 వైద్యులు మాత్రమే డాక్టర్ రత్న అవార్డును గెలుచుకున్నారు. డాక్టర్ రమేష్, ఎండీ పీడియాట్రిక్స్, కల్యాణి హాస్పిటల్, డాక్టర్ జె.ప్రదీప్ ఎండీ పీడియాట్రిక్స్ గ్రావిడ్ హెూమ్ హాస్పిటల్, డాక్టర్ కె.సురేష్ కుమార్ ఎండీ పీడియాట్రిక్స్ డాల్ఫిన్ హాస్పిటల్స్, డాక్టర్ రామాంజనేయులు శిశు వైద్యుడు భూపాలపల్లి రత్నఅవార్డులు గెలుచుకున్నారు. అవార్డునుఅందుకున్న పీడియాట్రిషియన్లను హెల్త్ వ్యూస్ మ్యాగజైన్ సీఈఓ దీప్తి వర్మ అభినందించారు.

కాంగ్రెస్ పాలనపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అక్రమాలకు గుట్టు చప్పుడు కాకుండా మద్దతు పలికిన బీజేపీ నాయకులకు కాంగ్రెస్ ఏడాది పాలనపై మాట్లాడే నైతిక హక్కు లేదని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి పేద ప్రజలకు పంచుతామన్న ప్రధాని నరేంద్రమోడీ మాటలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి నాయకుల మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. నల్లచట్టాలు తెచ్చి రైతుల నడ్డి విరిచింది బిజెపి ప్రభుత్వం కాదా జవాబు చెప్పాలన్నారు. బీసీఅని చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీ బీసీలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు వరంగల్ అభివృద్ధిని చూసి ఓర్వలేకే జిల్లా బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

ఎన్ఐటిలో ఐదురోజుల కోర్సు ప్రారంభించిన డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్‌లో ఎన్ఐటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల3నుండి7వరకు నిర్వహించనున్న 'ఎకోహైడ్రోలాజికల్ మోడలింగ్‌పై గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకాడెమిక్ నెట్‌వర్క్స్' కోర్సును నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్‌సుబుధి ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ కె.వెంకట్ రెడ్డి సమక్షంలో ప్రారంభించారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ వాతావరణ మార్పు నేడు ప్రధాన సమస్యగా మారింది అన్నారు. నీరు, వృక్షసంపద, నేలను కాలుష్యం నుండి కాపాడుకోవడానికి, ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోవడానికి ఈ కోర్సు సహాయపడుతుందన్నారు.నిపుణులైన వక్త ప్రొఫెసర్ ఇంద్రజీత్ చౌబే, డీన్, కనెక్టికట్ విశ్వవిద్యాలయం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, ప్రొఫెసర్ వి.వంశీకృష్ణ, సివిల్ ఇంజినీరింగ్, ఎన్ఐటి వరంగల్‌తో కలిసి కోర్సును అందిస్తారుఅని తెలిపారు. ప్రొఫెసర్ వి.వంశీకష్ణ, ఐదురోజుల కోర్సును సమన్వయం చేస్తారన్నారు. దేశవ్యాప్తంగా అధ్యాపకులు, పీహెచ్‌డీ స్కాలర్‌లు, రీసెర్చ్ సైంటిస్టులతో సహా 42 మంది పార్టిసిపెంట్‌లు ఈ కోర్సులో పాల్గొంటున్నారని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం మండలంలోని పలుగ్రామాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళ శక్తి ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న మహిళ క్యాంటీన్ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. సమాజం బాగుండాలి అంటే మహిళలు చైతన్యవంతులుగా ఉండి ముందుకు సాగాలన్నారు. ఈ సృష్టికి మూలం మహిళ మహిళలు బాగుంటే సమాజం బాగుంటుందని అనంతరం దేవునూరు ఇనుపరాతి గుట్టల్లో అటవీశాఖ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నారాయణగిరి లో జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో జరుతున్న అమ్మఆదర్శ పాఠశాల, ఎంఎంబి పనులు పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డిఆర్‌డీఓ మేన శ్రీను, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీఓ అఫ్జల్, సర్వేయర్స్, హెచ్ఎం పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా కలిగించాలి : సీపీ అంబర్ కిషోర్‌ఝా



నవతెలంగాణ-నయీంనగర్

ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని పెంచేలా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిశోర్‌ఝా పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రఘునాథ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను సీపీ తనిఖీ చేశారు. బుధవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్‌శాఖ మంజూరు చేసి కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్‌కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలతోపాటు కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్‌కమిషనర్ ఎస్‌ఐని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.

అనంతరం పోలీస్‌కమిషనర్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల పట్ల అధికారు లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే నిజాయితీగాపనిచేయాలన్నారు. పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా ఎవరు కూడా ప్రవర్తించవద్దని అలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు.

ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ట్రైనీ ఐపీఎస్ మానాన్‌భట్, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ, ఎస్ఐ నరేష్, ట్రైనీ ఎస్ఐ సోని తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలకై కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్లల ధర్నా

నవతెలంగాణ-సుబేదారి

ఆశ వర్కర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయి నిధులను వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఆశాకార్మికుల ఐక్యతవర్ధిల్లాలి, ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి, సీఐటీయూ జిందాబాద్, పెండింగ్ బకాయిలను చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 ఇవ్వాలని బకాయి ఉన్న లెప్రసీ,టీబి, పల్స్‌పోలియో ఎన్సీడీ సర్వే డబ్బులను వెంటనే ఇవ్వాలని, ఏడాదికి నాలుగు జతల యూనిఫార్మ్ ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించాలని, ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశాలకు ప్రతీ ఏడాది 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ లీవులు ఇవ్వాలని కోరారు ఆశాలకు పనిభారం తగ్గించి పారితోషకంలో లేని పనులు చేయించరాదని రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్‌ఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జె శ్వేత యాకూబి కే కల్పన కే సంధ్య పుతిలి రజిత సిహెచ్ శ్రీవాణి శోభ కవిత రమ ఏ సూర్యకళ పి సరిత సుకన్య సునీత నవమణి, 300 మంది ఆశాలు పాల్గొన్నారు.



సీఎం కప్‌ను క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ ఎండి.అజీజ్‌ఖాన్ అన్నారు. బుధవారం హనుమకొండ జెఎన్ఎస్‌లో సీఎంకప్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని అజీజ్ ఖాన్ మాట్లాడారు. గ్రామ స్థాయిలోని ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు స్వయంగా క్రీడాకారుడైన సీఎం రేవంత్ రెడ్డి ఈ పోటీలను ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నారని చెప్పారు.ఈపోటీలను పారదర్శంగా నిర్వహించాలన్నారు. అలాగే రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో పాల్గొని రాణించి హనుమకొండ జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం హనుమకొండ యువజన క్రీడల అభివృద్ధి అధికారి గుగులోత్ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ మొదటిదశలో గ్రామస్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, ఫుట్ బాల్, యోగా క్రీడాంశంలో పో టీలు, ఎంపికలు ఈనెల 7,8 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండల స్థాయి పోటీలు 9, 10 వ తేదీలలో నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఈనెల 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 36 క్రీడాంశంలో జిల్లాస్థాయిలో పోటీలు, ఎంపికలు నిర్వహించి రాష్ట్రస్థాయి జట్లను ఎంపిక చేస్తామని వివరించారు. పోటీల విజయవంతానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ,మండల, జిల్లా కమిటీలు వేశామని చెప్పారు.



అజీజ్‌ఖాన్‌కు ఘన సన్మానం

ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.అజీజ్‌ఖాన్ వరుసగా రెండోసారి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రెటరీ దస్రు నాయక్, పీఈటి అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, వివిధ క్రీడా సంఘాల సభ్యులు, పీడీలు, పీఈ టీలు, కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ అప్పయ్యకు సీఐటీయూ సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇటీవల నూతనంగా హనుమకొండ జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అప్పయ్యను సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు అందించే విధంగా కృషి చేయాలని, ప్రైవేటు ఆసుపత్రులలో దోపిడీని అరికట్టాలని, ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జె.శ్వేత యాకూబి, కే.కల్పన కే.సంధ్య పుతిలి, ఎ.సూర్యకళ, పి . సరిత, సుకన్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అనర్హులను తొలగించాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్

నవతెలంగాణ-సుబేదారి



నల్గొండ- ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా నమోదయ్యారని వారి పత్రాలు పున పరిశీలించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే. సోమశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా కొంతమందిని ఓటర్ల జాబితాలో నమోదు చేశారని వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయాలి : జీఎంపీస్

నవతెలంగాణ-ఐనవోలు / నయీంనగర్



గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న నిర్వహించనున్న ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని పెంపకందారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జీఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబట్ల చిన్నరాజు పిలుపునిచ్చారు. బుధవారం జీఎంపీస్ ప్రతినిధిల బృందం గోర్ల కాపరుల సమస్యలు పరిష్కరించాలని మండల తహసిల్దార్ విక్రమ్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నల్లబెట్ల చిన్నరాజు మాట్లాడుతూ గొల్లకురుమలకు రూ.2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని హామీఇచ్చి మోసం చేస్తున్నందుకు నిరసనగా డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రూ. 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని కురుమ, యాదవులు గొర్రెల పెంపకందారుల అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రాజారపు రాజు, మాజీ సర్పంచ్ కావటి స్వామి, దుప్పెల్లి రవి, పొన్న ఎల్లయ్య, రత్నగిరి, రాజు, రాజారపు అశోక్, ఈరబోయిన చంద్రయ్య,వీరబోయిన రాజు, కావటి బజ్జెల్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో క్యాబ్ డ్రైవర్ డిసెంబర్ 7 జరిగే రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఈసంపల్లి సంజీవ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో ఆటోక్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని, ఆటోకార్మిక రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. ఈనెల 7న జరిగే బందును ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తమ విధిగా భావించి స్వచ్ఛందంగా బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, మడికొండ బాబు, జయరాం, మామిడాల వెంకన్న, బొల్లం సంజువా, పసునూరి బాబు, శంకర్ నాయక్, రమేష్ పరశురాములు నిరంజన్ రమేష్ పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

- సీఐటీయూ, కేవీపీఎస్ సెమినార్ లో వక్తలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కేవీపీఎస్‌జిల్లాప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ, కేవీపీఎస్ మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి, 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర భారత రాజ్యాంగం- ఎదుర్కొంటున్న సవాళ్లపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిఐటియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కెవిపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, లౌకిక, ప్రజాస్వామ్య అందించాలని రూపొందించిన మన భారత రాజ్యాంగ 1949 నవంబర్ 26న ఆమోదించబడిన ప్రాథమిక హక్కులని తెలియజేయడం కోసం ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతుల ప్రజలందరికి యొక్క హక్కులు కాపాడడం కోసం నిరంతరం రాజ్యాంగాన్ని కాపాడటం కోసం అహర్నిశలు కృషిచేయాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అధికరణలో మనుషులంతా సమానమే అనే 3,5 వరకు ప్రాథమికుల హక్కుల అవగాహన కల్పించకపోవడం దురదష్టకరమని, ఇప్పటికైనా భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత దళితులుగా,కార్మికులుగా మనందరిపై ఉన్నదని వారు అన్నారు. అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన వారిమిఅవుతామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలో ఉన్న ముఖ్యమైన అతి ప్రాథమికమైన అంశాలని 75 సంవత్సరాలుగా నిరక్షరాస్యులుగా నిర్భాగ్యులుగా ఆర్థిక పునాది లేని వారిగా ఉన్న ప్రజలకి తెలియక పోవడం చాలా బాధాకరమన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర చరిత్ర కలిగిన భారత రాజ్యాంగాన్ని వ్రాసిన ప్రపంచ మేధాస్ కలిగిన వ్యక్తి అంబేద్కర్ అని





అక్కడికి వెళ్లి కలవండి అని కోరగా గాంధీ విదేశీ పర్యటన తిరిగి వచ్చి నిర్మాణ సభ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా చేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది నాడు 395 ఆర్టికల్ 22 భాగాలుగా 9 షెడ్యూల్స్ కలిగిన తర్వాత జరిగినమార్పులు ఇప్పటికీ 13సార్లు సవరించడం జరిగింది. భారత రాజ్యాంగం ఏర్పడిన నాటి నుండి జరుగుతున్న న్యాయ అన్యాయాలని స్వేచ్ఛ సమానత్వాన్ని ఆర్థిక సమానత్వాకోసం దేశంలోని ప్రతీ పౌరుడు సమానం అనే ఆలోచనతో ముందుకు సాగడం కోసం విద్యావంతులుగా మారడం కోసం నిరంతరం కృషి చేస్తుందని, వివక్షత రూపాలపై నిరంతరం ఆందోళన పోరాటాలని ఉధతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి రజిత, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మంద మల్లేశం, ఎర్ర నరేష్ , బొంకూరి నాగరాజ్, సంఘాల రాజు, అన్వేష్, రోహిత్, సుజాత, శ్రీలత, సందీప్, బిక్షపతి, సురేష్,దేవమ్మ, సునీత పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● కొయ్యూర్ ఫారెస్ట్ రేంజర్ రాజేశ్వర్‌రావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కొయ్యూర్ ఫారెస్ట్ రేంజర్ రాజేశ్వర్‌రావు అన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కిషన్‌రావుపల్లిలో అటవీశాఖ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అడవుల రక్షణపై పశువుల కాపర్లు, ప్రజలు, రైతులకు అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. పశువుల కాపర్లు ఫారెస్ట్‌లో వెళ్తున్నప్పుడు వెంట అగ్గిపెట్టె, గొడ్డలి తీసుకవెళ్ళొద్దని సూచించారు.అడవులను నరికితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, తాడిచెర్ల సెక్షన్ అధికారి లక్ష్మన్, బీట్ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల నిర్వహణకు విరాళాల సేకరణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 6, 7న ములుగు జిల్లా ఏటూర్‌నాగారంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభల నిర్వహణకు విరాళాలు సేకరిస్తున్నట్టు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. సభల నిర్వహణ ఖర్చులకు గాను ప్రతి మండలం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, కూలీలు, ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, గుత్తేదారుల నుండి సభ నిర్వహణ ఖర్చులకుగాను విరాళాలను సేకరిస్తున్నామని తెలిపారు. విరాళాల సేకరణలో వారి వారి స్తోమతను బట్టి విరాళాలు అందజేస్తున్నారని అన్నారు. విరాళాల సేకరణలో ప్రజా స్పందన అద్భుతంగా ఉందని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నది సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, జిల్లా నాయకులు గొంది రాజేష్, సుందరయ్య నగర్ కాలనీ నాయకుడు అంజద్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రమంత్రుల పర్యటనకు ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 7వ తేదీన రాష్ట్ర మంత్రులు జిల్లాలో పలు అభివ ద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపనలు, ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొననున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు(జీఎస్సార్) తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన.. ప్రజా విజ యోత్సవ సభాస్థలాన్ని పరిశీలించి అయన మాట్లాడారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ నిర్వహణకు స్టేజి, ప్రజలు కూర్చోడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టేజి ఏర్పాట్లును ఆర్అండ్‌బీ అధికారులు పర్యవే క్షించి, పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని సూచించారు. సభకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికా రులను ఆదేశించారు. సభా ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డీపీఆర్‌ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ములుగు ఏజెన్సీలో భూ ప్రకంపనలు.. ఉలిక్కిపడిన ప్రజలు

● చెట్లు కూలడానికి భూకంపానికి ఎలాంటి సంబంధం లేదు
● జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్





నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా ఏజెన్సీ గ్రామాలలో బుధవారం ఉదయం సుమారు 7.30 గంటల ప్రాంతంలో 2 సెకండ్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. దీంతో ఏజెన్సీ వ్యాప్తంగా భయాందోళనకు గురిచేశాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని తాడ్వాయి, మేడారం, కాటాపూర్, రంగాపూర్ బీరెల్లి తదితర అన్ని గ్రామపంచాయతీల్లో, సరిహద్దు మండలాలతోపాటు జిల్లా వ్యాప్తంగా కూడా ప్రకంపనలు సంచలనం సృష్టించాయి. ప్రజలు ఇండ్ల నుండి బయటికి పరుగులు తీశారు. ఒకవైపు వర్షాలు, గతంలో ఆగస్టు 31న రాత్రి క్లౌడ్ బరస్ట్ కారణంగా గంటకు 120 కిలో మీటర్ల వేగంతో గాలి వీచి సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో 78000కు పైగా చెట్లు కూలిపోయి జాతీయస్థాయిలో సంచలనంగా మారింది. జంపన్నవాగు ఉధృతికి ప్రాజెక్టు నగర్ వద్ద మేడారంలో కొంతమంది మృతిచెందారు. ఇలా ప్రకృతి వైపరీత్యాలకు ఏజెన్సీ ప్రజలు నానా అవస్థలు పడుతుంటే... మరోవైపు భూకంపంతో ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. జిల్లాలో రిక్టర్ స్కేల్‌పై 5.35గా భూమి కనిపించినట్లు సమాచారం. ఏజెన్సీవ్యాప్తంగా ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ఏపీ సెంటర్ నివేదికను పరిశీలించగా భూమి లోపల 40 కిలోమీటర్ల నుండి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు అధికారులు వెల్లడించారు. కాగా బుధవారం ఉదయం సంభవించిన భూకంపంతో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ, పగడిద్దిరాజు, గోవింద రాజు వనదేవతలను జిల్లా కలెక్టర్ దర్శించుకున్నారు. అనంతరం మేడారంలోని అమ్మవార్ల పూజారులతో ప్రత్యేక సమావేశమై ఆయన మాట్లాడారు. ఆగస్టు 31న దట్టమైన అటవీ ప్రాంతంలో టోర్నోడు కారణంగా వేలాది చెట్లు నేలమట్టం కావడానికి, ఈరోజు ఉదయం జరిగిన భూకంపానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భూమిలో జరిగిన కొన్ని చర్యల వలన భూకంపం వస్తుందని అన్నారు. భూమిపైన జరిగిన కొన్ని చర్యల వల్ల చెట్లు కూలిపోతాయని తెలిపారు. రెండు సంఘటనలు ములుగు జిల్లాలోని జరగడంతో జిల్లా ప్రజల ఆందోళన చెందుతున్నారని అన్నారు. జిల్లాలో జరిగిన నష్ట వివరాలను తెలుసుకోవడం కోసం అన్ని శాఖల అధికారుల్ని అప్రమత్తం చేయడంతో పాటు పూర్తి వివరాలను తెలుసుకున్నామన్నారు. ఏటూర్‌నాగారంలో పాక్షికంగా ఇల్లు దెబ్బ తిందని, తాను సైతం తన ఇంటి నుండి బయటకు వచ్చానని వెల్లడించారు. ఇలాంటి సంఘటనలప్పుడు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులకు తెలియజేయాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ బాదగిరి బాబు, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, మేడారం ఈవో రాజేందర్, ఎస్ఓ రాజ్‌కుమార్, మేడారం ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య, పూజారులు సిద్దబోయిన మునేందర్, కాక కిరణ్, ఎండోమెంట్ సిబ్బంది క్రాంతి, జగదీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరు నాగారంలో భూకంపం

ఏటూరునాగారం ఐటీడీఏ : ఏటూరునాగారంలో బుధవారం మూడు సెకండ్ల పాటు భూమి కనిపించడంతో ప్రజలు ఇళ్లల్లో నుండి బయటికి పరుగులు తీశారు. జిల్లాలో ఉదయం 7.24 నిమాషాల 4 సెకండ్లకు మొదలై 7.26.7 సెకండ్లకు భూ ప్రకంపనలు ముగిసాయి. దట్టమైన అడవి ప్రాంతాలు చౌడునేలలుగా మారడం, గత సెప్టెంబర్‌లో వచ్చిన రాక్షసగాలులు సైతం ఐలాపురం మీదుగా కొండాయి నుంచి మేడారం వైపుగా అధిక ఒత్తిడితో గాలులు వెళ్లాయి. దీంతో మేడారంలో 50వేల చెట్లు నేలకూలాయి. అదేక్రమంలో కొండాయి, దొడ్ల సమీపంలో కూడా చెట్లు నెలకొరిగాయి. గ్రామాల్లోని ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అంతేకాకుండా శంకరాజుపల్లికి చెందిన అత్యూరి నేతాజీ ఇంటిగోడ పడిపోయింది. అలాగే ఏటూరునాగారం 2వ వార్డులోని మాటూరి చంద్రకళ ఇంటి గోడలు కూలిపోయాయి. కాగా ములుగు జిల్లాలోని రామన్నగూడెం ప్రాంతంలో వేడినీళ్ల స్థావరాలు ఎక్కువగా ఉన్నాయి. 1954లో అప్పటి ప్రభుత్వం చమురు నిక్షేపాల కోసం తవ్వకాలు జరిపి వదిలేసిన బోరులో నుంచి ఇప్పటి వరకు వేడినీళ్లు దారాళంగా రావడం విశేషం. వేడినీళ్లు ఉన్న ప్రాంతాల్లో భూప్రకంపనలు వస్తాయని జియాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఇసుక, బొగ్గు గనులు ఉన్న ప్రాంతాల్లో ఈ ప్రకంపనలు ఎక్కువగా వచ్చే అవకాశాలున్నాయని తెలిసింది.

భూమి ఊగినట్టైంది

ఉదయం ఇంటి వద్ద మొఖం కడుతున్న సమయంలో భూమి ఊగినట్లు అయ్యింది. ఏం జరిగిందో అర్థంకాలేదు. కిందపడిపోతాము అన్నట్లుగా అనిపించడం ఆందోళనగా ఉంది. ఇంటి నుంచి బయటకు అందరం వచ్చాము.

-మచ్చ దుర్గయ్య, ఏటూరునాగారం

50 ఏండ్ల కిందట వచ్చింది

ఏటూరునాగారంలో 50 ఏండ్ల క్రితం భూకంపం వచ్చింది. కొద్ది సమయం ఉండడం వల్ల ఎలాంటి నష్టం జరగలేదు. భూమి ఊగిపోవడంతో ఇంటిలో ఉన్న వంటసామాగ్రి కిందపడింది. అప్పుడు ఏం జరిగిందో ఇప్పుడు అదే జరిగింది. కాకపోతే ఎలాంటి నష్టంజరగలేదు. ఇసుక క్వారీలు, ఇసుక తవ్వకాలు, అడవులు నరకడం, వరదలు రావడం వల్ల మానవాళికి మనుగడ లేకుండా పోతుందోనని భయంగా ఉంది.

-దేపాక సమ్మయ్య, మానసపల్లి,ఏటూర్‌నాగారం

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



జిల్లాలో బుధవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాల సమయంలో వచ్చిన భూకంప తాకిడితో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 2 సెకండ్ల పాటు భూమి కంపించడంతో తాను సైతం ఆందోళనలకు గురై ఇంటి నుండి బయటకు వచ్చానని, జరిగిన సంఘటనను ద ష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. ప్రాణం నష్టం కానీ, ఆస్తి నష్టం గానీ జరిగిన విషయంలో వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించడం జరిగిందని వివరించారు. జిల్లాలో చిన్నచిన్న ఇండ్లున్న వారి వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్(ములుగు)

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



భూకంపం బారిన పడకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. భూకంపం రెక్టార్ స్కేల్ పై 6గా ఉంటే ప్రమాదం జరిగేది. జిల్లాలో మాత్రం 5.3గా ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎవరుకూడా కాలం చెల్లిన ఇండ్లలో ఉండొద్దు. భూమి కంపించినట్టు అనిపిస్తే ప్రజలు వారి ఇల్లోనుంచి బయటికి రావాలి. ఏమైనా ఇబ్బంది ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి ఈ భూప్రకంపనలు మళ్లీ వచ్చే అవకాశం లేకపోలేదు. ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే నష్టపోకుండా ఉంటాం.

- పస్రా ఎస్ఐ అచ్చా కమలాకర్(గోవిందరావుపేట)



అకాల వర్షం.... తడిసిన ధాన్యం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో కొయ్యూర్ గ్రామంలో బుధవారం కురిసిన అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకోవడానికి అరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దైంది. దీంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని వేడుకుంటున్నారు. మండలంలో నాలుగైదు రోజులుగా మోస్తారుగా చినుకులు పడుతుండడంతో రైతులు బెంబేలెత్తిపోయారు. కోసిన ధాన్యం ఆరబోసి కొందరు, కాంటాలు వేసి బస్తాలలో నిలువ చేసి కొందరు, ఇంకా కోయవలసిన పరిస్థితుల్లో పలువురు రైతులు ఉన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ధాన్యం రాసులపై కప్పడానికి సబ్సిడీ టార్పాలిన్లు అందకపోవడంతో అద్దెకి తెచ్చి ధాన్యంపై కప్పుతున్నారు.

బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో న్యాస్ పరీక్ష



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ సాధన సర్వే(న్యాస్)అభ్యసనా సామర్థ్యాల పరీక్ష దేశవ్యాప్తంగా నిర్వహించిన నేపథ్యంలో బుధవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో 6వ తరగతి విద్యార్థులకు న్యాస్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు మాట్లాడారు. పరీక్షను మండల విద్యాధికారి లక్ష్మన్ బాబు పరిశీలించి నట్లు తెలిపారు. న్యాస్ పరీక్షలో తెలుగు, ఆంగ్లం,సైన్స్ సాంఘిక శాస్త్రం, సబ్జెక్టులకు 90 నిమిషాల పాటు పరీక్ష నిర్వహించినట్లు వివరించారు.


న్యాస్ పరీక్ష కేంద్రాలను ఎంఈఓ పర్యవేక్షణ



నవతెలంగాణ-టేకుమట్ల

మండలలో న్యాస్-2024 పరీక్షను బుధవారం అబ్జర్వర్‌లు నెరుపటి అంకూస్, రావుల రామచెంద్రు నిర్వహించారు. పాఠశాలలలోని, మూడవ, ఆరవ తొమ్మిదవ తరగతి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేయుటకు ఈ పరీక్ష నిర్వహించారు. ఎంఈఓ చిదిరాల సుధాకర్ చిట్యాల ప్రాథమిక పాఠశాల, రాఘవరెడ్డిపేట కేజీబీవీ పాఠశాలలను తనిఖీ చేశారు పరీక్షల ఇన్విజిలేటర్‌లు వివేక్, అభిజ్ఞ, విజయ్, లత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉపాధ్యాయులు చాగంటి ఆనంద్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు కుమార్, మహేష్ , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎస్ స్వప్న, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్, శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

వృత్తి శిక్షణా తరగతులు ప్రారంభం



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వృత్తి శిక్షణా తరగతు లను జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి మినీ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఏరియా జీఎం ఏనుగు రాజే శ్వర్‌రెడ్డి, సేవా అధ్యక్షురాలు సునిత రాజేశ్వర్‌రెడ్డి హాజరై టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సేవా సమితి ద్వారా మ హిళలకు ఆర్థిక స్వావలంభన కోసం వృత్తి శిక్షణా తరగతులను నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ ఉపయోగించుకొని ఆర్థి కంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మారుతి, డీవై పీఎం క్రాంతికుమార్, సేవా సభ్యులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అల్లకొండ కుమార్



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన అల్లకొండ కుమార్ ఎన్నికయ్యారు. కాగా తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యకర్తలు, నాయకులు, అందరికి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించి ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్, ఆశా వర్కర్ల యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు కొండ లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గత 15 రోజుల సమ్మె హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఫిబ్రవరి 9న, జూలై 30 న ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఆశలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించాలని, ప్రతి ఆదివారం, పండగలకు సెలవులు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ లీవ్స్, 6 నెలల వేతనంతో కూడిన మెడికల్ లీవ్స్ ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు జిఎన్ఎమ్ పోస్టుల్లో ప్రమోషన్స్ కల్పించాలని, వెయిటేజ్ మార్కులు తక్షణమే నిర్ణయించాలని, తదతర డిమాండ్లు అన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఎన్సి పిఎన్సి తదితర టార్గెట్స్ పెట్టే విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్, నాయకులు, ఎం రాజేందర్, సిహెచ్ రవికుమార్, క్యాతం విజయ, కుంచాల రాధిక, కుమారి, రామా, జయప్రద, శారద, సునిత, రామ్ జ్యోతి, భారతి, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలి



నవతెలంగాణ - ములుగు

ఆశావర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, లెప్రసి, పల్స్ పోలియో, టీబీ బకాయి పారితోషికాలు చెల్లించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ధర్నాలో భాగంగా బుధవారం ములుగు కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ దివాకర కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి డిఎంహెచ్ఓకు ఫోన్ చేసి పెండింగ్ సర్వేల డబ్బులు వారం రోజుల్లో చెల్లించాలన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, మాతా శిశు మరణాల రేటు తగ్గించడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అయినా వారి సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం తగదని అన్నారు. ఆశాలు కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలు కాదని, వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు గుండెబోయిన రవిగౌడ్, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి, జిల్లా నాయకులు ప్రభావతి, నాగమణి, శ్రావ్య, సరిత, సత్యవతి, దేవి, పూర్ణ, ఉష, రాజ్యలక్ష్మి సుధా, చంద్రకళ, సరోజన, సంధ్య, రజిత, పూర్ణ, రమాదేవి, శోభ పాల్గొన్నారు.

ఎకో పార్కు అభివృద్ధికి ప్రత్యేక కృషి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





నవతెలంగాణ-భూపాలపల్లి

ఎకో పార్కు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఎకో పార్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ...ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా అటవీశాఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటి ఎమ్మెల్యే మాట్లాడారు. 171 సర్వే నంబర్‌లో 774 ఎకరాలున్నట్టు తెలిపారు. ఇది భూ కబ్జా బారిన పడకుండా కాపాడామని, అటవీ భూమి అని తేలడంతో ఎకో పార్కును అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. అటవీ అధికారులు ఎలాంటి నిబం ధనలు విధించొద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఎకో పార్కు విజియోగంలోకి రావడం సంతోషమని అన్నారు. నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాల నిర్వహణలోభాగంగా మొక్కలు నాటి ఎకో పార్కును ప్రారంభించినట్టు చెప్పారు. డిసెంబర్ 9వ తేదీ వరకు ప్రజాపాలన.. ప్రజావిజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి మా ట్లాడుతూ... ప్రజలకు వాకింగ్ ట్రాక్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం అటవీశాఖ నిర్వహించిన వ్యాసర చన, ఉపన్యాస పోటీల్లో విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అంద జేశారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

యువతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట : ఎమ్మెల్యే



నవతెలంగాణ-భూపాలపల్లి

యువతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం యువ వికాసం కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఐడీఓసీ కార్యాలయంలో గ్రూప్-4కు ఎంపికైన అభ్య ర్థులకు పెద్దపల్లి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న సంర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల మేరకు ఉద్యోగ నియామకాలు చేపట్టిందని తెలిపారు. మన జిల్లా నుండి ఎంపికైన 101 మంది గ్రూప్ 4 అభ్యర్థులను నియామకపు పత్రాలు తీసుకోవడానికి వెళ్లేందుకు 3ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటైన సంవత్సరకాలంలో ఇప్పటివరకు 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు వివరించారు. 10వేల ఉపాధ్యాయ పోస్టులు, 7, 900 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీచేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు భర్తీకి ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారంగా లక్ష50వేల పోస్టులను భర్తీచేయనున్నట్టు వెల్లడించారు. విద్యా వైద్య వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రూప్-4 ఎంపికైన అభ్యర్థులు అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, నోడల్ అధికారి అవినాష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాధితురాలికి ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన యువతి పట్టం శిల్ప వారి ఇంటి ముందు మొబైల్ పెట్టి ఇంట్లోకి వెళ్లి వచ్చేసరికి మొబైల్ కనిపించలేదు. నవంబర్ 18న చిట్యాల పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చింది. ఎస్ఐ శ్రవణ్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మొబైల్‌ని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి పోలీస్ స్టేషన్‌లో బాధితురాలికి అప్పగించారు. మొబైల్ ని గుర్తించడంలో సహాయపడిన ఉమెన్ కానిస్టేబుల్ కోమలను కానిస్టేబుల్ లాల్ సింగ్‌ను ఎస్సై శ్రవణ్ కుమార్ అభినందించారు.



6,7న సీపీఐ(ఎం) జిల్లా 2వ మహా సభలు

● జయప్రదం చేయాలి : బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ఈనెల 6, 7న నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా 2వమహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ మండల కార్యకర్తల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ హాజరై మాట్లాడారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మాజీ ఎంపీ మిడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, మచ్చా వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. మొదటి రోజులో భాగంగా రామన్నగూడెం వెళ్లే రహదారిలో గల మార్కెట్ యార్డ్ నుండి శ్రీనివాస కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. అనంతరం సభసమావేశం ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు మాట్లాడతారన్నారు. అనంతరం అదే రోజు సాయంత్రం నుండి మరుసటి రోజు సాయంత్రం వరకు ప్రతినిధుల సభ కొనసాగుతుందన్నారు. ఈ సభలో జిల్లాలో పేరుకుపోయిన అనేక సమస్యల పై నాయకులు చర్చిస్తారని చెప్పారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని, గోదావరి నీళ్లు ఈ జిల్లా రైతాంగానికి వినియోగించాలని , పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, మిర్చి రైతులను ఆదుకోవాలని, గిడ్డంగులను ఏర్పాటు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, విద్య వైద్య రంగాలను అభివృద్ధి చేయాలనే అంశాలపై తీర్మానం చేస్తారన్నారు. భవిష్యత్ పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా, మండలనాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ ఫైర్‌పై అవగాహన అవసరం

● పస్రా అటవీ క్షేత్ర అధికారి జె మాధవి శీతల్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఫారెస్ట్ ఫైర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన అవసరమని పస్రా రేంజ్ అటవీ క్షేత్ర అధికారి జే మాధవి శీతల్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం రేంజర్ మాధవి శీతల్ మాట్లాడుతూ.. అడవులకు నిప్పు అంటించడం వల్ల జరిగే అనర్థాలపై వివరించారు. ఈ విషయం వారి తల్లిదండ్రులకు కూడా వివరించాలని సూచించారు. అనంతరం అడవుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి గంగూ నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వి నర్సయ్య, ఎం వేణుగోపాల్, ఎస్ సుజాత బీట్ ఆఫీసర్లు టి.దీప్ లాల్, ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి : డీటీ మల్లేశ్వర రావు



నవతెలంగాణ-మంగపేట

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వా హకులకు డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు సూచించారు. బుధవారం మండలంలోని భిక్షంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని కొనడంలో అల సత్వం ఉండొద్దని అన్నారు. 17 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని తీసుకోవాలని సూచించారు. రైతుల వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని సకాలంలో డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పెద్దపల్లికి తరలిన అభ్యర్థులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా నుండి గ్రూప్-4 కు ఎంపికైన 121 మంది జూనియర్ అసిస్టెంట్ లకు పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో యువ వికాసం పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్న నేపథ్యంలో జిల్లా నుండి పెద్దపల్లికి వెళ్లేందుకు వారికి 3 బస్సులను ఏర్పాటు చేశారు. ఈ బస్సులను ఏఓ మన్సూర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్ జెండా ఊపి పంపించారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్‌గౌడ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి తన గత ఎన్నికలో విజయం సాధించి సంవత్సర కాలం పూర్తి చేసుకొన్న శుభ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ గంగాధర్ , కొమ్మరాజుల నర్సింహులు, గొరిగే రాజు, దమేరా ప్రభాకర్ , ఓరుగంటి రాజు , దమేరా నవీన్ తదితరులు ఉన్నారు.

పాలకుర్తిలో భూ ప్రకంపనలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో బుధవారం భూకంపం రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఉదయం 7-27 గంటలకు భూకంపం రావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఇళ్లలో ఉన్న సామాను ఒక్కసారిగా శబ్దం రావడంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. ఇళ్లలో కూర్చుని ఉన్న ప్రజలను కదిలించినట్లు అనిపించిందని పలువురు తెలిపారు. మామూలుగా భూ ప్రకంపనలు ఏర్పడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ రాజీలేని పోరాటం

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ

నవతెలంగాణ-జనగామ




టీఎస్ యుటిఎఫ్ జనగామ మండల నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బి.శ్రీధర్, జి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం టిఎస్‌యుటిఎఫ్ జనగామ మండల మహాసభ శ్రీధర్ అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ మహాసభల్లో టీఎస్ యుటిఎఫ్ జనగామ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర రావు, శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయసమస్యల పరిష్కారంలో టీఎస్‌యుటిఎఫ్ రాజీలేని పోరాటంనిర్వహిస్తుంది అన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ పరిష్కారంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రంలో ఛాంపియన్‌గా పనిచేస్తున్నదని తెలిపారు.

జీవో 317 ఫలితంగా స్థానికత కోల్పోయిన అందరికి న్యాయం చేయాలని, గత ప్రభుత్వం చేసిన తప్పు ను సరిచేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ వికాసం కోసం ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని మండలికిమరోసారిపంపించడం ఉపాధ్యాయుల భాధ్యత అన్నారు.అనంతరం జనగామ .మండల నూతన కార్యవర్గాన్ని సుధీర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నుకోవడం జరిగింది.

జనగామ మండల టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా బి.శ్రీధర్ (జెడ్‌పిహెచ్‌ఎస్‌పెద్దపహాడ్),ఉపాధ్యక్షులుగా టీ.జంపయ్య (ఎంపిహెచ్‌ఎస్ ఎర్రగుల్లపాడు), పి.హిమబిందు, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీని వాస్ (ఎంపియుపిఎస్ చిటకోడూర్), కోశాధికారి గా ఆరు మహేష్ (ఎంపీపీఎస్ వెంకిర్యాల) కార్యదర్శిగాజి.నాగరాజు (ఏబీవీహై స్కూల్, జనగామ), టి.శ్రీదేవి(ఎంపీపీఎస్‌షామీరిపేట), టి.ఆరోగ్యమేరీ (ఎంపియుపిఎస్ ,యశ్వంతపూర్), జి.శ్రీనివాస్ (ఎంపిపిఎస్ చౌడారం), డి.కిషన్ (పిడి), ఆర్.రాధిక (సిఆర్టి కేజీబీవీజనగామ), ఎండ బట్ల శ్రీనివాస్ (ఎస్ఓయుఆర్ఎస్ జనగామ), ఆడిట్ కమిటీ కన్వీనర్లుగా నవీన్, కేవెల్‌మల్‌రెడ్డి, జి.దామోదర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

ఛాంపియన్‌షిప్ పోటీల్లో గిరిజన విద్యార్థినిల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్రస్థాయి టెన్నిస్, వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినిలు ప్రతిభను కనబరిచి విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ మాట్లాడుతూ నవంబర్ 30న హైదరాబాదులో గల తిరుమలగిరిలో 3వ తెలంగాణ టెన్నిస్, వాలీబాల్ 2024 రాష్ట్ర ఛాంపియన్షిప్ పోటీల్లో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీల్లో జూనియర్ బాలికల విభాగంలో ఐశ్వర్య, సాత్విక, సీనియర్ బాలికల విభాగంలో నవీన శిరీష వెన్నెలలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచి క్రీడల్లో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. టెన్నిస్, వాలీబాల్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ మాచర్ల సుస్మిత, ఉపాధ్యాయులు అభినందించారు.

సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని వినతి

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలకేంద్రంలో ఉన్న బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని మండల ఎంపిడిఓ లక్ష్మీ నారాయణ, మండల తహసీల్దార్ మహిపాల్ రెడ్డిలకు వినతి పత్రాన్ని అఖిల పక్షం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ మండలానికి నిత్యం ఆయా గ్రామాల నుంచి వచ్చే ప్రజలు,సుదూరాలకు వెళ్లే ప్రయాణికులు,ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడకుండా బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని, బస్టాండ్‌స్థలంలో కాకుండా నిరుపయోగంగా ఉన్న స్థలంలో సులభ్ కాంప్లెక్స్ ను నిర్మించకూడదని,గత ప్రభుత్వ హయంలోనే సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని సంబంధిత అధికారులు నివేదికను విడుదల చేశారని,కానీ మళ్ళీ ఇప్పుడు ఆబస్టాండ్ స్థలాన్ని ఒకప్పుడు ఆర్టీసీకి ఇచ్చిన వారి కుటుంబీకులే అక్రమించుకోవాలని చూస్తున్నారని, స్త్రీల ఆత్మగౌరవం కాపాడేందుకు ఆ బస్టాండ్ స్థలంలో సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని అన్ని పార్టీలు, అన్నిసంఘాలు సిద్ధంగా ఉన్నామన్నారు. అందుకు సానుకూలంగా స్పం దించిన ఎంపిడిఓ,ఎమ్మార్వోలు తప్పకుండా అందరి కోరిక మేరకు, ఖచ్చితంగా అందరికీ ఉపయోగపడేలా బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారపు రమేశ్,సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య,సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కష్ణమూర్తి గౌడ్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహా,బిజెపి మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,నాయకులు జోగు సోమనర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

కుంభకోణం డబ్బులను రికవరీ చేయాలి

- నేడు కలెక్టరేట్ ఎదుట మహిళా సంఘాల ధర్నా
- సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా గ్రామీణ పట్టణాభివృద్ధి శాఖలో పరిధిలోని డ్వాక్రా గ్రూపు జిల్లా సమైక్యలో భూమి కొనుగోలు విషయంలో జరిగిన కుంభకోణం డ్వాక్రా మహిళలల డబ్బులను రికవర్ చేయాలని సీపీఐ(ఎం)జనగామ పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా కేం ద్రంలోని వివర్స్ కాలనీలో సీపీఐ(ఎం)శాఖ సమావేశంలో జోగు ప్రకాష్ ము ఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూమి కొనుగోలు వ్యవహారంలో జరిగిన అవినీతి డబ్బులను వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు గురు వారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో ఎకరానికి కనీసం రూ.15 లక్షల కూడా విలువ చేయని 4 ఎకరాల భూమి రూ.2.35 కోట్లకు కొనుగోలు చేశారన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులు, వ్యక్తులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, శాఖ కార్యదర్శి మచ్చ వరలక్ష్మి, రాపోలు రజిత, మాదాసి సుధాకర్, లక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్రానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒరగబెట్టిందేంటి ? : ఎమ్మెల్యే కడియం

బీజేపీ తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకం

ప్రజా పాలనంటేనే...కాంగ్రెస్ ప్రభుత్వానిది

15 మాసాలల్లో వేయి కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

దేశంలోఎక్కడైనా, ఏరాష్ట్రంలోనైనా ఏడాదిలోపుపాలనలో 25లక్షల 964 మంది రైతులకు, రూ. 20,616 వేల కోట్ల రూపాయలు పంట రుణాలు మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి పాలనకు తప్ప, ఎవరికైనా ఉందా? భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలు చెప్పాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రశ్నించారు. బుధవారం చిల్పూర్, స్టేషన్ ఘనపూర్ మండలాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే, కొన్ని ప్రతిపక్ష పార్టీలు అధికారం కోల్పోయామనే ఈర్ష్యతో, అధికారంలోకి రావాలని ఆశతో కావచ్చు గాక.. పని కట్టుకుని రాష్ట్రప్రభుత్వంపై చేస్తున్న విష ప్రచారం ఖండిస్తున్నామన్నారు.

డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన విజయం సాధించందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. దాదాపు అన్నిరకాల పంటలు కలిపి 76లక్షల ఎకరాలలో ఈఖరీఫ్ కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తిని కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధించామని, ఆల్ టైం రికార్డ్ బీజెపీ, బీఆర్ఎస్ స్పందించాలని అన్నారు. 25లక్షల964మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రూ.20616వేల కోట్ల విలువైన రుణాలను మాఫీ



చేసిందని స్పష్టంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టతనిచ్చారని అన్నారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఒరగబెట్టిందేంటని, ఏండ్లుగా కేంద్ర మంత్రిగా ఉండి తనకున్న పలుకుబడితో కనీసం రూ. వెయ్యికోట్లు అదనంగా తెచ్చారా..ఏ ప్రాజెక్టుకైనా జాతీయతఇచ్చారా.. జాతీయస్థాయిలో విద్యా సంస్థలేమైనా. ఈప్రాంత మంత్రిగా వ్యవహరిస్తూ చేసిన పనిపై మాట్లాడాలన్నారు. ఢిల్లీలో ఉండాల్సిన కేంద్రమంత్రి హైదరాబాదులో ఉండి నిత్యం పత్రికా సమావేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకున్నారని, పద్ధతి మార్చుకోవాలన్నారు.

నియోజక వర్గంలో రూ. వెయ్యికోట్లతో అభివృద్ధి పనులు

15 మాసాలలోపు మార్చి 3, 2025 లోపు రూ. 1,000 కోట్ల రూపాయల అభివద్ధి పనులకు మంజూరి తెచ్చి పనులు ప్రారంభించే బాధ్యత తనదే అన్నారు. రాష్ట్రప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలు కాంప్లెక్స్ తొలివిడతలో రూ.200 కోట్లతో నియోజకవర్గానికి కేటాయించిందన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.45 కోట్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సొంతభవనాలు లేవని, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ నిర్మాణం రూ.26 కోట్లు, సాగునీటి కాలువ మరమ్మత్తుల నిమిత్తం రూ.148 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రూ.30 కోట్లు, జీపి, కమ్యూనిటీ, అంగన్వాడి భవనాల నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం మరొక 10 కోట్లు మంజూరీ జరిగిందన్నారు. కొత్తపల్లి కూడలి నుంచి తాటికొండమీదుగా మల్లన్నగండి రూ.15 కోట్లు.. ఇందిరమ్మ ఇండ్లు ప్రతినియోజకవర్గానికి 3500 ఇచ్చేందుకు రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇండ్ల మంజూరులో భాగంగా అదనంగా 1500 ఇండ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. రూ.740 కోట్ల పనులు మంజూరు తెచ్చుకున్నామని, రూ.125 కోట్ల ఆర్ అండ్ బి పనులు, రూ.120 కోట్ల పంచాయతీరాజ్ పనులు, రెండేసి ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాలు రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే ప్రజా ప్రభుత్వమని.. అందించేది ప్రజా పాలనని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి పాలనను ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.

ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, మామిడాల లింగారెడ్డి, నాగరబోయిన యాదగిరి, నాగరబోయిన శ్రీరాములు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, పురుమాని రజాక్, రూప్ల నాయక్, మండల అధ్యక్షులు జే. శిరీష్ రెడ్డి, గడ్డమీద సురేష్, పల్లె రవి, కొలిపాక సతీష్, జీడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి : అదనపుకలెక్టర్

ఆహార విషయంలో రాజీ పడొద్దు

సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి

నవతెలంగాణ-పాలకుర్తి




గురుకులాల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంఅందించాలని, ఎలాంటి అవకతవకలు జరిగినా, నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ బి.రోహిత్‌సింగ్ స్పష్టంచేశారు. బుధవారం పాలకుర్తి మండలంలోని గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి భోజనాన్ని, స్టాక్‌రిజిస్టర్‌ను, కూరగాయల నిల్వలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. గురుకుల పాఠశాలలో సమస్యలను, మెనూ ప్రకారం అందించే భోజనం వివరాలను విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలల పట్ల ప్రత్యేక దష్టి పెట్టిందని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో చదువుకునే పదవ తరగతి విద్యార్థినిలు పదికి పది జీపీఏ సాధించాలని సూచించారు. గురుకుల పాఠశాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఆహారంలో ఎలాంటి లోపాలు ఉన్న విద్యార్థినిలు రాజీ పడొద్దని, ఇలాంటి సమస్యలు ఉన్న తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. గురుకుల పాఠశాల నిర్వహణతో పాటు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లాఅదనపు కలెక్టర్ బి.రోహిత్ సింగ్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఆదేశించారు. మండలంలోని తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో తొర్రూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించారు. రైతులను వివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేశారని, మిగతా కేంద్రాల్లో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గత రెండురోజుల క్రితం కురిసిన వర్షానికి తేమశాతం పెరిగిందని రైతులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ధాన్యంలో 17శాతం వచ్చిన వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్, సీఈవో మాసంపల్లి రణధీర్ తోపాటు రైతులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌ఓసి అందించిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అనారోగ్యంతో ఉన్న ఓ బాధ్యుడికి డిసిసి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి ఎల్ ఓ సి అందజేసి ఆదుకున్నారు. జనగామ పట్టణం బాణాపురంకు చెందిన రవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరడంతో మెరుగైన వైద్యానికి అధిక ఖర్చులు అవుతుండడంతో స్థానిక నేతలతో కొమ్మూరిని కలిశారు. వైద్యానికి ఖర్చు అయ్యే పూర్తి మొత్తం 2,50,000/- ఎల్ఓసి రూపంలో ప్రభుత్వానికి అర్జీ పెట్టడంతో వెంటనే ఆ డబ్బులు మంజూరై మెరుగైన వైద్యానికి సాయం అందింది. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణనాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరతదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శివచరణ్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడిగా మండలం తాటికొండ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుచరులు, సీనియర్ నాయకులు రాపోలు మధుసూదన్ తనయుడు రాపోలు చరణ్ రెడ్డి గెలుపొందారు. ఈ మేరకు మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ యువజన విభాగానికి ఎన్నికలు మండలంలో ఆగస్టులో ఆన్ లైన్ ద్వారా ఎన్నికలు జరిగాయి. ఈక్రమంలో బుధవారం ఫలితాలు వచ్చాయి.ఉమ్మడిజిల్లాలోనే అత్యధికంగా మండలంలో తనకు అధిక మెజారిటీ ఓట్లు 2128 లభించాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ప్రత్యేకంగా తన గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు కోసం శ్రమించిన యువజన విభాగం, మండల కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. చరణ్ రెడ్డి గెలుపు పట్ల కాంగ్రెస్ యువజన నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

హామీలను నెరవేర్చాం-విజయోత్సవాలను నిర్వహిస్తాం : కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, అదేవిధంగా గత ఎన్నికల ముందు ఇచ్చినవాగ్దానాలను నెరవేర్చాం కాబట్టి ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నా రు. బుధవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ సమన్వయకర్త సిహెచ్.శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అన్నిటిని నిలబెట్టుకున్నామని, సంవత్సరం లోపే హామీలను అమలు చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం నిత్యం ప్రజలలో ఉంటూ వారికి అందుబాటులో ఉంటున్నారన్నారు. ప్రభుత్వం చేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలను విజయోత్సవాల్లో భాగంగా ప్రజలకు వివరించాలని, ఇందుకు స్థానిక నేతలు కషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదేపాక రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాళ మల్లారెడ్డి, నాయకులు డాక్టర్ రాజమౌళి, సిద్ది రాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- పంచాయతీ కార్యదర్శికి సీపీఐ(ఎం) వినతి పత్రం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో కలుషితం అవుతున్న తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పంచాయతి కార్యదర్శి హరీష్‌కు సిపిఎం పార్టీ గ్రామ కమిటీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్లు మాట్లాడుతూ గ్రామంలో 8 9 వార్డుల్లో పైపులైన్ల లీకేజీల వల్ల నెలరోజుల నుండి ప్రజలు కలుషిత నీరు తాగుతున్న పట్టించుకునే నాధుడే లేడు అన్నారు వార్డులను సందర్శించి సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఇందుకు కారణం అన్నారు. దీంతో కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్య పాలవుతూ హాస్పటల్ చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలోని ఫస్ట్ వార్డులో విద్యుత్ లైట్స్ వెలుగాక నెల రోజులవుతున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

దీంతో రాత్రి వేళల్లో ఇంటి నుండి బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారన్నారు. చీకట్లో ఏ చీడపీడ క్రిమి కీటకాల ప్రమాదం సంభవించునోనని భయం గుప్పెట్లో వార్డ్ ప్రజలు మగ్గుతున్నారన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ వివరణ కోరగా వీధి లైట్ల నిర్వహణ ప్రవేట్ కాంట్రాక్టర్కు ప్రభుత్వంఅప్పజెప్పిందని తమకేమీ సంబంధం లేదనడం బాధాకరము అన్నారు. గ్రామ ప్రజల బాగోగులు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం అధికారుల పైనేఉంటుందన్న విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ అధికారులైన స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవోలు గ్రామంలోని అన్నివార్డులను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల పెదరాములు, చిలివేరి మల్లేష్ ,వేల్పుల చిన్నరాములు ,నక్క యాకయ్య, నక్క బిక్షపతి, నక్క రామ్మల్లు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను నిషేధించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలి

గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం లో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను అరికట్టాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తామని చెప్పినా హామీ ఏమైంది అని వారు ప్రశ్నించారు. పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. బెల్ట్ షాపుల వల్ల యువకులు ,కార్మికులు, కష్టజీవులు, రైతులు, గ్రామీణ, పట్టణ మధ్యతరగతి వారు మద్యం అందుబాటులో ఉండటం వల్ల మద్యానికి బానిసై విచక్షణ కోల్పోయి కుటుంబాలలో కలహాలకు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. బెల్ట్ షాపులను నిరోధించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి బెల్ట్ షాపులను పట్టించుకోవడం ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం విక్రయాల్లో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లుగా ప్రభుత్వ నివేదికల ద్వారా తెలుస్తున్నాయని అన్నారు. నిబంధనలు పాటించని మద్యం దుకాణాలను తక్షణమే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లను సమన్వయం చేస్తూ పోలీసు పోర్సు బందాన్ని ఏర్పాటు చేసి విస్తృతమైన తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను అరికట్టాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేతి రాత అందరికీ సాధ్యమే

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని శ్రీసాయిప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్లడానికి పాఠశాలలో ప్రముఖ చేతిరాత నిపుణుడైన గుర్రం శ్రీహరితో విద్యార్థులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమం కాలవ్యవధిలో విద్యార్థులకు చేతిరాత పైన మంచి అనుభవాన్ని, అలాగే విద్యార్థుల అందమైన చేతిరాతతో పరీక్షలలో సులువుగా మార్కులు తెచ్చుకునే విధానాన్ని అలవరచుకోవాడానికి ఉపయోగపడుతుందని శ్రీహరి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూర పాండు కృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ తోటకూర స్వప్న, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

నేడు అధికారులు, పాత్రికేయులకు ఆటల పోటీలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల వేడుకలను - డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నెల 5న ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు,పాత్రికేయులకు జనగామలోని మినీ స్టేడియం, ధర్మకంచలో ఉ.8.30 గంటల నుండి క్రీడా పోటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ తెలిపారు. క్రీడలలో ఆసక్తి గల ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పాత్రికేయులు పాల్గొనవలసినదిగా కలెక్టర్ కోరారు. ఇతర వివరములకు, పాల్గొనేవారి పేర్లను జిల్లా యువజన కార్యాలయము మొబైల్ నం. 9652197323 ద్వారా పేర్లు నమోదు చేసుకొనగలరు.

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-కురవి

అర్హులైన పెద్దలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కోరారు. బుధవారం కురవి మండల కమిటీ సమావేశం రాయల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ 6గ్యారెంటీలను ప్రకటించి అధికారంలో వచ్చిందని,కానీ వాటిని అమలు చేయడంలో శ్రద్ధ పెట్టడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2014 నుండి ఇప్పటి వరకు ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్న ఇండ్లకు ఇంటి నెంబర్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆరుగారెంటీస్ ఒకటైన వికలాంగులకు, వితంతు, వద్ధాప్యలకు, ఒంటరి మహిళకు ఇచ్చే పెన్షన్ పెంచి ఇవ్వాలని అర్హులైన వారికి నూతన పెన్షన్లు ఇవ్వాలని కోరారు. రైతులకు రైతు భరోసాని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు మండల కార్యదర్శి మలేడి కోటయ్య సభ్యులు పిట్టల వెంకన్న, కడియం సత్యం, జక్కుల మల్లయ్య, నాళం వెంకన్న, పోతుగంటి మల్లయ్య, మాలోత్ కిషన్, తగరం తిరుపతి, కట్ల కృష్ణయ్య, కొమ్ము మంజుల తదితరులు పాల్గున్నారు.



విద్య పరిణామాలను పెంచాలి

పరీక్ష కేంద్రాల్లో ఎంఈవో తనిఖీ

నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థులకు విద్యా పరిణామాలను పెంచాలని, బాల్య దశ నుండి విద్యను ఆకర్షించుకునేలా శిక్షణ ఇవ్వాలని మరిపెడ ఎంఈఓ జి అనితదేవి సూచించారు. బుధవారం మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలలో ఎన్‌సిఆర్‌టి అండ్ ఎస్సీఆర్‌టీ ఆధ్వర్యంలో 3,6,9 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి దేశమంతా నేషనల్ ఎచీవ్మెంట్ టెస్ట్ (నాసా) పరీక్షలను నిర్వహించారు. మరిపెడ మండలంలో తొమ్మిది స్కూల్స్ , భారతీ విద్యా మందిర్, సెయింట్ అగస్టీన్, ఆశ్రమ, పీఎస్ ఎల్లంపేట్, గ్లోబల్ కేరళ మోడల్, మినీ గురుకుల్, మరిపెడ, మహాత్మాజ్యోతి రావు పూలే , ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్‌ను పరీక్ష కొరకు ఏర్పాట్లు చేశారు. ఈ నాసా పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడో తరగతికి ఇద్దరు, ఆరో తరగతికి తొమ్మిదో తరగతికి ఒక్కొక్కరు చొప్పున ఫీల్డ్ ఇన్విజిలేటర్‌ను ప్రతి నాసా స్కూలుకు ఒక్కొక్క అబ్జర్వర్‌ను నియమించినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరీక్ష జరుగుతున్న అన్ని స్కూల్స్‌ను సందర్శించి ప్రశాంతంగా జరిగాయని వివరించారు. ఈ సందర్శనలో సిఆర్‌పిలు జ్యోతి, జానకీ రాములు, నరేష్, రవీందర్, పాల్గొన్నారు.



చెరువు మట్టి తరలింపును ఆపాలి..!

-వాహనాన్ని అడ్డుకొని రైతుల నిరసన

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో పెద్ద చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, వెంటనే ఆపాలని గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేశారు. బుధవారం రైతులు చెరువు నుండి మట్టితో వెళుతున్న వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువుకు గండిపడి నీళ్లలన్నీ బయటికి వెళ్లిపోగా నేరబుగా ఉన్న చెరువును చూసి అక్రమ తవ్వకాలను చేపట్టారని రైతులు ఆరోపించారు. చెరువును విచ్చల విడిగా బొందలు బొందలుగా తవ్వటం వలన చెరువులో నీటి నిలువ లేకుండా పోతున్నాయని ఆవేదన చెందారు. ఇటీవల ఆ బొందలో ఓ వ్యక్తితో పాటు జంతువులు పడి మత్యువాతకు గురవుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకున్నా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనుల పేరుతో అక్కడ సూపర్వైజర్లు సహకారంతో మట్టిని అక్రమంగా బయటికి తరలిస్తున్నారని రైతులు గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తులకు ఉపయోగపడే చెరువును కాపాడాల్సింది పోయి చెరువు మట్టి అమ్మకానికి ఎలా పెడతారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ ఏఇ రాజకుమార్‌ను విలేకరులు వివరణ కోరగా పర్మిషన్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో యమగాని వెంకన్న, గడ్డం శ్రీనివాస్, శానం శ్రీహరి, ఐతే ఉప్పలయ్య, చిత్తలూరి కృష్ణ, గునుగంటి కృష్ణ, గోపి మధుసూదన్, శరత్, రామన్న, మిషన్ గురువయ్య ఉన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

-ప్రగతి సేవా సమితి మండల కోఆర్డినేటర్ పరశురాములు

నవతెలంగాణ-మరిపెడ

ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపు సంఘాలు ఏర్పాటు చేసుకొని పొదుపులో చేరాలని, దీంతో ఆర్థిక అభివద్ధి సాధ్యమవుతుందని ప్రగతి సేవాసమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో విలేజ్‌కో ఆర్డినేటర్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐనాల పరశురాములు పాల్గొని మాట్లాడుతూ గ్రామ కో ఆర్డినేటర్‌లు మహిళలు, రైతులు, కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే వారిని సమీకరించి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించి, పొదుపు సంఘాల అవిశ్యకతను వివరించారు. ఇందులో వయసు, కుల, లింగ బేధం లేకుండా ప్రతి ఒక్కరిని పొదుపు సంఘాల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మరిపెడ (బంగ్లా) కోఆర్డినేటర్ జిన్నా లచ్చయ్య, చిన్నగూడూర్ మండల కో ఆర్డినేటర్ ఆలేటి వంశీ, కో ఆర్డినేటర్‌లు జినక సువార్త, విలేజ్ కో ఆర్డినేటర్‌లు మల్లెపంగు విజయ్‌కుమార్, మహేశ్వరి, సునీత, పుష్పాంజలి, కృష్ణమూర్తి తదితర గ్రామాల విలేజ్ కో ఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.



మేలుకోకుంటే ముప్పు తప్పదు

పర్యావరణ విధ్వాంసం వల్లే భూకంపాలు

'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ

ప్ల కార్డు పట్టుకొని పటణ పురవీధుల్లో ప్రదర్శన

నవతెలంగాణ-మహబూబాబాద్

మానవుడు తెలిసి చేస్తున్న పర్యావరణ విధ్వాంసాన్ని ఇప్పటికైనా నిలుపకుంటే భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం భూకంపం సంభవించిన నేపథ్యాన్ని పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో 'పర్యావరణాన్ని విధ్వాంసం చేస్తుండటం వల్లే భూకంపాలు సంభవిస్తున్నాయి' అనే ప్ల కార్డుతో పట్టణ పురవీధుల్లో తిరుగుతూ ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీమ మాట్లాడుతూ.. మానవుడి అత్యాశ కారణంగా అవసరానికి మించి భూవనరులను కొల్లగొడుతుండటంతో పర్యావరణం ప్రమాదం బారిన పడుతుందని అన్నారు. తరుచూ జరుగుతున్న వృక్షాల నరికివేతను, కలప అక్రమ తరలింపును అడ్డుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.లేకుంటే ప్రకృతి ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు.



గార్ల : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో భూ ప్రకంపనలు వణికించాయి. బుధవారం ఉదయం 7.27గంటల సమయంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గార్ల, ముల్కనూరు, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, పోచారం, బుద్దారం, సీతంపేట, మద్దివంచ,మర్రిగూడెం తదితర పంచాయతీలలోని పలు గ్రామాలలో స్వల్ప భూ ప్రకంపనలు రావడంతో రేకులు ఇండ్లు ఒక్కసారిగా భారీ శబ్దం రావడం, ఇంట్లో సామాగ్రి కింద పడిపోయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

ఏఎంసీ చైర్మన్‌ను కలిసిన బాల్య మిత్రులు

నవతెలంగాణ-పెద్దవంగర

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డిని ఆయన బాల్య మిత్రులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది, ప్రజా సేవకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి, తొర్రూరు వ్యవసాయ మార్కెట్‌ను అగ్రభాగాన నిలిపేందుకు కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గూడ రాజిరెడ్డి, ఉమ్మగాని విజయ్ కుమార్, వడకపురం నాగేశ్వరరావు, పబ్బోజు రాజేందర్, కర్ణాకర్‌రెడ్డి, కమ్మగాని సుధాకర్ పాల్గొన్నారు.



'శ్రీరామ్‌నగర్ కాలనీ'ని పట్టించుకోరా ?

రోడ్లు, తాగునీరు,

డ్రైనేజీలు లేక ప్రజల ఇక్కట్లు

నిర్లక్ష్యం వీడని అధికారులు, పాలకులు !

నవతెలంగాణ-మహబూబాబాద్

అస్తవ్యస్తమైన దారులు, కనిపించని తాగునీటి కుళాయిలు, కనిపించని మిషన్ భగీరథ, మురుగు కాలువలు, లోపించిన పారిశుధ్యం...ఇలా అనేక సమస్యలకు నిలయంగా మహబూబాబాద్ పట్టణంలోని నందన గార్డెన్ సమీపంలో ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీ మారింది. మహబూబాబాద్ పట్టణం రైల్వే స్టేషన్, బస్టాండ్‌కు కూతవేటు దూరంలో ఉన్న హస్తినాపురం కాలనీని ఆనుకొని శ్రీరామ్‌నగర్ కాలనీ ఉది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల అలసత్వానికి అభివృద్ధి కానరావట్లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో దాదాపు 60కుటుంబాలు, జనాభా 200 మంది ఉంటారు. తలాపున చెరువు ఉన్నా నీటికి నిత్యం తిప్పలు తప్పడం లేదు. కాలనీ పక్కనే ఆనుకొని మిషన్ భగీరథ పంపు హౌస్ ఏర్పాటు చేసినా శ్రీరామ్ నగర్ కాలనీకి మాత్రం పైపు లైన్‌లు వేయలేదని, నలాల్ల కనెక్షన్ ఇవ్వలేదని వాపోతున్నారు. మరోవైపు అంతర్గత రహదారులు, సీసీ రోడ్డు లేక రవాణా తిప్పలు తప్పడం లేదు. వరద



తాకిడికి కొట్టుకుపోయిన మట్టి రోడ్లపై రవాణా కొనసాగిస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే డ్రయినేజీలు లేక రోడ్లపైనే మురుగు నీరు నిలిచి ఈగలు, దోమలకు ఆవాసంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. పారిశుధ్యం లోపించి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బావులు బోర్లు కలుషితం కావడం, అదే నీటిని గత్యంతరం లేక వినియోగించడంతో రోగాల బారిన పడుతున్నట్టు చెబుతున్నారు. మరోవపై కాలనీ గహాలు ఊరికి చివరగా ఫారెస్ట్ అడవి ప్రాంత గుట్టలకు దగ్గరగా ఉండడంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇక వర్షాకాలం వస్తే కాలనీవాసుల ఇక్కట్లు వర్ణణాతీతం. ఏటా మున్సిపల్ అధికారులు వీధిలైట్లు పారిశుధ్య పనులకు సంబంధించి ఇంటి పన్నులతో సహా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కానీ, తమకు సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు భారీ గహ నిర్మాణదారులు రహదారుల్ని ఆక్రమించారని, 30ఫీట్ల రోడ్డుకు బదులు 12 నుంచి 13 ఫీట్ల రోడ్డు మాత్రమే దర్శనమిస్తున్నదని, మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకుని కాలనీ సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మిషనభగీరత నీరు అందించాలి

మా కాలనీకి తాగునీరు అందించాలి. మిషన్ భగీరథ పైపులైన్‌లు వేసి శుద్ధినీటిని సరఫరా చేయాలి. మౌలిక వసతులు అయిన రోడ్లు, డ్రైనేజీలు, తదితరవి కల్పించి అభివృద్ధి చేయాలి. ఇప్పటికే పారిశుధ్యం లోపించి కాలనీవాసులు రోగాల భారీన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మా సమస్యలు పరిష్కరించాలి.



ఎస్ మల్లారెడి, కాలనీవాసి

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండేదని నేడు ఒకటో తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్న ప్రభుత్వ కాంగ్రెస్ అన్నారు. మండల కేంద్రం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుని మేచరాజుపల్లి గ్రామాన్ని మండలంలో కలిపి అభివద్ధి దిశగా చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ.హరిప్రసాద్, డిడి ఆకుల రవి, ఏవో భూక్య మహేందర్, ఇనుగుర్తి ఐటీబి మేనేజర్ రమేష్, గురుకులం ప్రిన్సిపాల్ జయశ్రీ, కార్యదర్శి లక్ష్మీ కాంత్,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, కురెల్లి సతీష్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, చిన్నాల కటయ్య, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, మురళి, జగన్, ఖాన్, ఐలయ్య నాయకులు పాల్గొన్నారు.



నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని రాముతండా గ్రామ పంచాయతీలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సమయంలో తండాను సందర్శించి నప్పుడు నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాడాలని కోరుకున్న వ్యక్తుల్లో మొదటి వ్యక్తి నేను అని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బహుమతిగా అందించాలని ఎమ్మెల్యే కోరారు. తండాను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తండావాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, ఎంపీ ఓ హరిప్రసాద్, కార్యదర్శి వినోద్, మండల పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్, మాజీ ఎంపీటీసీ భద్రమ్మ మీటు నాయక్, గంజి రాజేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, అధికారులు మరియు జిల్లా, మండల నాయకులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల, వసతి గృహాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని తరగతి గదుల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా రేపటి పౌరులను బాగోగులు చూడాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్, చిన్నాలకట్టయ్య, రాజేందర్‌రెడ్డి, అధికారులు, జిల్లా, మండల నాయకులు, పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్‌స్టేషన్ల ఏర్పాటు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నియోజకవర్గంలో నూతన సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం ఎల్లికట్టే శివారు మిషన్ భగీరథ క్యాంపు కార్యాలయంలో విద్యుత్ రంగా సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్దవంగర, తొర్రూరు మండలాల విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని, గ్రామాల్లో నెలకొని విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్‌లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొల గించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల సమ స్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో కార్యక్రమంలో డిఈ మధుసూదన్, ఏడిఈ చలపతిరావు, పెద్దవంగర ఏఈ రాంబాబు, చిన్నబజారు ఏఈ మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, నెహ్రూనాయక్, విజయపాల్‌రెడ్డి, గోపాల్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు..



విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం విద్యుత్ శాఖలో కాంగ్రెస్ అనుబంధ యూనియన్ ఐఎన్ టియుసి 327 తరపున నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని మర్యాద పూర్వక కలిసి విద్యుత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ విద్యుత్ కార్మికులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. విద్యుత్ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టి యుసి 327 అసోసియేషన్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.భోజాలు,ధరావత్ సికిందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగరాజు, కోశాధికారి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ పి. సైదులు, అడిషనల్ సెక్రటరీ ఎస్కే జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : ప్రజా ఆరోగ్యానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలానికి చెందిన 13మంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, సలిదెండి సుధాకర్, లచ్చన్న, పుణ్యా నాయక్, యూత్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్ పాల్గొన్నారు.

తొర్రూరు : రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్'కు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సీఎం కప్-2024లో పోటీల్లో పాల్గొనడానికి పేర్లను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని, ఇందుకు సంబంధించిన వెబ్సైట్ ప్రారంభమైందని, ఈమేరకు గ్రామ, మండల, స్థాయిలో జరిగే ఈ పోటీలు ఏయే తేదీల్లో, ఏయే క్రీడలు జరుగుతాయనే వివరాలను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో వెల్లడించారు. బుధవారం ఐ.డి.ఓ.సి లోని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన సీఎం కప్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఈ నెల 7,8వ తేదీల్లో, మండల స్థాయిలో 10,12వ తేదీల్లో,జిల్లా స్థాయిలో 16 నుంచి 21వ తేదీ వరకు పోటీలుఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి.వై.ఎస్.ఓ జ్యోతి, ఇంటర్ మీడియెట్ అధికారి, మహబూబాబాద్, నెల్లికుదురు, డోర్నకల్, తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు, సోముల రవీందర్, శాంత కుమార్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలి

పెండింగ్ డబ్బులు చెల్లించాకే సర్వేలు చేయించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్

కలెక్టరేట్ ముందు ఆశా కార్యకర్తల ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలని, మూండ్లేళ్ల లేప్రసీ సర్వే పల్స్ పోలియో కార్యక్రమాల పెండింగ్ డబ్బులు చెల్లించాకే సర్వేలు చేయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణా ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ 2022 నుండి లేప్రసీ సర్వే, పల్స్ పోలియో కార్యక్రమాల డబ్బులు నేటికీ ఆశాలకు చెల్లించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి డబ్బుల గురించి కమిషనర్ ఆఫీసులో అధికారులను అడిగితే సర్వే డబ్బులు రిలీజ్ చేసి చాలా కాలం అయిందని, సర్వే కంటే ముందే ఈ బడ్జెట్ మేము రిలీజ్ చేస్తున్నామని తెలిపారని, జిల్లా అధికారులు మాత్రం డబ్బులు రాలేదని చెపుతున్నారని వివరించారు. రాష్ట్ర, జిల్లా అధికారుల మధ్య ఆశాలు డబ్బులు అందక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఏండ్ల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వ మోసం చేస్తూ ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రసీ సర్వే చేయాలని అధికారులు ఆశాలపై ఒత్తిడి చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ఫిక్స్ వేతనం ప్రకటించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీఎంహెచ్‌ఓ మురళీధర్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, సుజిత, ఆసియా, సునీత, కాళేశ్వరి, నిర్మల, స్వరూప, చంద్రకళ, నళిని, సవిత, విజయ, జ్యోతి, రమాదేవి, పుష్ప పాల్గొన్నారు.



గ్రంథాలయం ముందు వాహనాలను తొలగించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ యాకూబ్

నవతెలంగాణ తొర్రూరు

తొర్రూరు గ్రంథాలయం ముందు ఎక్సైజ్ శాఖ అధికారులు వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను నిలపడంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటిని తొలగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. బుధవారం బుధవారం పట్టణ పార్టీ ఆధ్వర్యంలో గ్రంథాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. వాహనాలను తొలగించాలని పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు, ఎక్సైజ్ శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రంథాలయం ఎదుట వాహనాలతో గ్రంథాలయాలనికి వచ్చే పాఠశాలతో పాటు అటుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లేవారు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపి వాహనాలను మరోచోటకు తరలించాలని, లేనియెడల సీపీ ఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, నాయకులు మర్క సాంబయ్య జమ్ముల శ్రీనివాస్, దోనుక దర్గయ్య, బొర స్వామి, బొల్లం మమత, ఎండి అఫ్జల్ బీ, ధరావత్ యాకన్న పాల్గొన్నారు.



నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలం

ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కల్వల మోడల్ స్కూల్లో కమిటీ సభ్యులు భూక్యా రాజేష్, మండల నాయ కులు చరణ్ మధ్యాహ్న భోజ నాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం వికటించి అస్వస్థకు గురవుతున్నారని, ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫుడ్ పాయిజన్ ఘటన పునరావృత్తం కాకుండా జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ఎమ్మెల్యే మురళీనాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర వన్యప్రాణి బోర్డు సభ్యునిగా నియమితులైన మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మురళీ నాయక్ వన్యప్రాణి బోర్డు సభ్యులుగా నియామకమవ్వడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉన్న ఈబోర్డులో ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉంటారన్నారు. ఆటవీప్రాంతం అధికంగా ఉన్న ఈప్రాంతలో నివాసముంటున్న ప్రజల జీవన్మరణ పోరాటం, పోడు భూముల సమస్యలు తదితర అంశాలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతానని, వచ్చే నాలుగేండ్లలో మానుకోటకు బంగారుకోటను చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్‌నారాయణ్‌సింగ్, ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, కొండి సాయికిరణ్ నేత తదితరులు ఉన్నారు.



ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

నవతెలంగాణ నెల్లికుదురు

ఓపెన్ పదవ తరగతి, ఇంటర్లో ప్రత్యేక ప్రవేశాల గడువు ఈనెల 11వరకు పొడగించినట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ జీవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల మధ్యలో బడి మానేసిన వారు రెగ్యులర్‌గా చదువుకోవడానికి వీలు కాని వారు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

దివ్యాంగునికి వీల్ చైర్ అందజేత



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దివ్యాంగుడు సీహెచ్ కార్తీక్‌కు బుధవారం మంగపేట వైద్యాధికారి తరుణ్ వీల్ చైర్ అందజేసినట్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గౌతమ్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడు కార్తీక్ పరిస్థితిని తెలుసుకున్న ఎంఎల్‌హెచ్‌పి వైద్యులు తరుణ్ మనోజ్ జిల్లా వైద్యాధికారి గోపాలరావుకు తెలిపారు. దీంతో ఆయన స్పందించి ఐటీడీఏ పీఓ చిత్రమిత్రకు చెప్పారు. ఆమె సిడిపిఓ ద్వారా బుధవారం వీల్ చైర్‌ను కార్తీక్‌కు అందజేశారని ఆయన తెలిపారు.

పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీ



నవతెలంగాణ-వాజేడు

దేశవ్యాప్త నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో భాగంగా ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఫణిని వాజేడు మండలంలో వివిధ పాఠశాలల్లో బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే టెస్ట్ నిర్వహిస్తున్న కొప్పుసురు ఎంపీయూపీఎస్ పాఠశాలను సందర్శించారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. పాఠశాల, హాస్టల్ పరిసరాలను, విద్యార్థులకు అందించే భోజనాన్ని రైస్, కూరగాయలను, ఉపాధ్యాయుల విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూకంపం... కలకలం



రెండు సెకండ్లపాటు కంపించిన భూమి

భయం గుప్పిట్లో ప్రజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణాలోని పలు జిల్లాల్లో భూమిలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దాదాపు రెండు సెకన్ల పాటు భూకంపం సంభవించినట్టుగా స్థానికులు చెప్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు ప్రవహిస్తున్న గోదావరి తీరంలో స్వల్పంగా భూమి కంపించినట్టు సమాచారం. సింగరేణి గనులు విస్తరించిన ఏరియాల్లో కూడా భూమిలో ప్రకంపనలు చోటు చేసుకున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. ఒక్కసారిగా భూమిలో





కదలికలు చోటు చేసుకోవడంతో ఇండ్లలో ఉన్న వారంతా కూడా బయటకు వచ్చి నిలుచున్నారు. భూకంపం సమయంలో జరిగిన కదలికలపై గోదావరి తీర ప్రాంతంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. సింగరేణి గనులు విస్తరించిన ప్రాంతంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో భూకంపం చోటు చేసుకున్న సందర్భాలు అత్యంత అరుదేనని ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు.

చిట్యాల : భూమి కంపించడంతో మండల వ్యాప్తంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. బుధవారం మండల వ్యాప్తంగా ఉదయం 7:27 నిమిషాల సమయంలో ఒకేసారి భూమి రెండు, మూడు సెకండ్ల పాటు కదిలినట్లు అయిందని ప్రజలు ఇండ్ల నుండి బయటికి పరుగులు తీసి భయ భ్రాంతులకు గురయ్యారు.

టేకుమట్లలో...

టేకుమట్ల : టేకుమట్ల మండలం లోని పలు గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 7 :28 నిమిషాలకు భూమి స్వల్పంగా కంపించింది. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలో నుంచి భయం భయంగా బయటకు పరుగులు పెట్టారు. ఇళ్లలోని సామాన్లు పడిపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు.

మహదేవపూర్ : మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతంలో బుధవారం ఉదయం 7:25నుండి మూడు సెకండ్ల పాటు భూమి కంపిం చింది. మహదేవపూర్, పలిమెల, మహారాష్ట్ర సిరివంచ ప్రాంతం మంచిర్యాల జిల్లా చెన్నూరు ప్రాంతం కాటారం, మహాముత్తారం మండలాలలో భూకంపాలు రావడంతో ప్రజల ఇళ్లలో నుండి బయటికి పరుగులు తీశారు ఇంట్లో సామాగ్రి మొత్తం కదిలినట్టు ప్రజలు తెలిపారు మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో ఒకేసారి బయటకు వచ్చి రావి చెట్టు బస్టాండ్ వద్ద గుమిగడి చర్చించుకున్నారు.



సింగరేణి మనుగడకు ప్రమాదం

ఉత్పత్తి పెరగడానికి ప్రోత్సాహక బహుమతులు అందించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణిలో నూతన బొగ్గు గనులు రాకుంటే సింగరేణి మనుగడ ప్రమాదకరమని, కొత్త బొగ్గు గనుల విషయంపై నవంబర్ 28న జరిగిన స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం భూపాలపల్లి ఏరియా కేటికే-6 ఇంక్లైన్లో ఏఐటియుసి పిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి పెరగడానికి కార్మికులకు ఇన్సెంటివ్ విధానాన్ని అమలు చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేయాలని కోరారు. సింగరేణిలో ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్న టెక్నీషియన్లకు హెల్పర్లు ఇవ్వాలనే అంశంపై యాజమాన్యానికి వివరించామన్నారు. కార్మికులకు కల్తీ ఆహారాన్ని అందజేస్తున్న క్యాంటీన్ల కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి క్యాంటీన్ లను కార్మికులచే నిర్వహించాలని అన్నారు. కార్మికుల సొంతింటి కల, మారు పేర్లతో ఉన్న వన్ టైం సెటిల్మెంట్ కింద సరిచేయాలని అన్నారు. కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇంటర్నల్ ద్వారా మాత్రమే పూర్తిచేయాలని, తదితర అంశాలపై చర్చించినట్టు చెప్పారు. అనంతరం గనుల సమస్యలపై గని మేనేజర్‌కు మెమోరండం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ లిమాతంగి రామ్ చందర్, బ్రాంచ్ కమిటీ మెంబర్ నూకల చంద్రమౌళి,లి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లిహకీమ్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ లక్ష్మణమూర్తి, అడిషనల్ ఫిట్ సెక్రటరీగోవర్ధన్,లి అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు గణేష్, రాంబాబు, పిట్ కమిటీ అధ్యక్షుడు బ్రహ్మాచార, గుడి కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు షిఫ్ట్ ఇన్చార్జిలు రాంబాబు, సిద్దయ్య శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



బహుజనుల అభివృద్ధికి కృషి చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బహుజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ అన్నారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్రంలో పేద,మధ్య తరగతి వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీ ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇళ్ల సాధనకై జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు, మండల కేంద్రాల్లో ఎంఆర్ఓలకు వినతిపత్రాలు అందించినట్టు చెప్పారు. ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో నిరాహార దీక్షలు చేపట్టిందని అన్నారు. అర్హులైన వారి అందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమి ఇవ్వాలని, రెండు వందల గజాల స్థలంతో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి జిల్లా కమిటీ నాయకులు చెన్నూరి నరసింహ, గుండ్ల ఓంకార్, బండారి దశరథం, మోకిడి అశోక్, సాత్విక్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం

జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం బిక్షపతి గౌడ్

నవతెలంగాణ - ములుగు

క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం అని జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో మహిళ, పురుషుల సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించారు. కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ పోలెపాక జనార్దన్ అధ్యక్షతన నిర్వహించగా బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడారు. ఓడిపోయిన వారు కుంగిపోవద్దని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ వెంకటేష్, అధ్యక్షులు భూక్య రవీందర్, ఉపాధ్యక్షులు చింత కృష్ణ, మద్దెల నవీన్, తోట సంపత్, పి రాజకుమార్, పీఈటి, డిపీడీ పాల్గొన్నారు.



ఏటూరునాగారానికి బస్సు డిపో మంజూరు

నెరవేరిన ప్రజల చిరుకాల వాంఛ

వాగ్దానం నిలబెట్టుకున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూరునాగారానికి ఎట్టకేలకు బస్ డిపో మంజూరు అయింది. సంవత్సరం క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నిలబడ్డ సీతక్క ఎటునాగారానికి బస్ డిపోను మంజూరు చేపిస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు. ఇచ్చిన వాగ్దానం మేరకు సీతక్క ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో బస్సు డిపో ఏర్పాటు చేయడం వల్ల జరిగే ప్రయోజనాలను చర్చించి డిపో మంజూరుకు కృషి చేశారు. కాగా బుధవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రుల భేటీలో రాష్ట్ర రోడ్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ డిపోను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మంత్రి సీతక్క మంత్రి ప్రభాకర్‌ను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజునుకలిసి వారిని మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఆర్టీసీ డిపో మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సీతక్క మంత్రులతో మాట్లాడారు. బస్సు డిపో ఉండటం వల్ల చత్తీస్‌ఘఢ్, మహారాష్ట్ర ఆంధ్ర రాష్ట్రాలకు రవాణా ఏర్పడనుందని తెలిపారు. 1991లో అప్పటి ఆర్టీసీ చైర్మన్ గా ఉన్న ఏటూరు నాగారం స్థానికులు విజయరామారావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ ప్రాంతంలో బస్ డిపో నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. 3ఎకరాల 32 గుంటల స్థలం చుట్టూ కాంపౌండ్ నిర్మాణం పూర్తికాగా కొంతమేర భవనం నిర్మా ణం పనులు చేపట్టగా పనులు ఆగిపోయాయి. అప్పటి నుండి బస్ డిపో గురించి ఎవరు పట్టించుకోలేదు. మండల వ్యాప్తంగా ప్రజలు డిపో నిర్మాణం కావాలని పలుమార్లు మంత్రులను, ఆర్టీసీ చైర్మన్ కలిసి వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. ఇప్పటి మంత్రి సీతక్క ఇచ్చిన హామీ మేరకు డిపో మంజూరు చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిపో ఏర్పాటు వల్ల గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఏటూరు నాగారం వ్యాపార కేంద్రంగా మారుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

ఏటూరునాగారంలో ఆర్టీసీ బస్ డిపో మంజూ రుకు కృషి చేసిన మంత్రి సీతక్కకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రానున్న సంవత్సరాల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులతో ఏటూరు నాగా రం, వాజేడు, వెంకటాపురం, మంగపేట, తాడ్వా యి ఆయా మండలాలు మరింత అభివృద్ధి చెంద నున్నట్లు నాయకులు తెలిపారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా భూపాలపల్లి వాసి ఉమేష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా భూపాలపల్లి జిల్లా కేంద్రం కారల్ మార్క్స్ కాలనీకి చెందిన బండం ఉమేష్‌రెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. ఆయన రాష్ట్ర కార్యదర్శిగా పోటీలో నిలిచారు. ఈ నేపథ్యంలోనే ఓటింగ్ ద్వారా ఏడు వేల ఓట్లు సాధించిన ఆయన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు పార్టీ ప్రకటించింది. ఇప్పటికే ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాకముందు నుంచే రేవంత్ రెడ్డి వీరాభిమానిగా ఉంటూ రేవంత్ రెడ్డి జన సైన్యం స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ అభిమానులను ఏకతాటిపైకి తీసుకు రావడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ రెడ్డి జన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగుతూనే కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోటీ లో భారీ మెజారిటీతో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పార్టీ అధిష్టానంతో పాటు భూపాలపల్లి జిల్లా తరఫున యువజన కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ రెడ్డి అభిమానులు అభినందనలతో ముంచెత్తారు.

ఆర్టీసీ బస్సు లారీ ఢీ.. 30 మందికి గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమం... ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం జలగలంచ వద్ద 163వ జాతీయ రహదారిపై బుధవారం ఆర్టీసీ బస్సును, లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 30మందికి గాయాలయ్యాయి. కాటాపూర్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు నలుగురు ఉన్నారు. ఏటూర్ నాగారం మండలం శంకర్రాజు పల్లి గ్రామంలోని ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. ఇందులో ఇద్దరూ సీరియస్ గా ఉన్నారు. జలగలంచ వద్ద రోడ్డు ప్రమాదాలు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. ఇక్కడ రోడ్డు పూర్తిగా డ్యామేజింది. ఎన్నో వాహనాలు పల్టీలు కొట్టాయి. ఈ బ్రిడ్జి మరమ్మతులకు నోచుకోవడం లేదని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. కాగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కానాలను అక్కడి నుంచి తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరూ పూర్తిగా సీరియస్ ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ పట్టణానికి తరలించారు. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 6779 నంబరు గల వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగపేట నుండి హనుమకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలలను సందర్శన

నవతెలంగాణ-టేకుమట్ల

మండల పరిధి గరిమిళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, వెలిశాల ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎంఎస్‌పీ జిల్లా సీనియర్ నాయకులు రాం రాంచందర్ మండల అధ్యక్షులు పొరానంది బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

నవతెలంగాణ- ములుగు

క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం తెలిపారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్రీడ, సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. బాలురు, బాలికలకు వేరు వేరుగా రన్నింగ్ పోటీలు, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కళాశాల గణితశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ జె శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల మల్లేశం మాట్లాడారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తి కనబర్చాలన్నారు. పోటీల కన్వీనర్ డాక్టర్ జె శంకర్ మాట్లాడుతూ.. పోటీల్లో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. పోటీల కన్వీనర్‌లుగా డాక్టర్ ఎం అనిల్‌కుమార్, డాక్టర్ కే సరిత, డాక్టర్ పి ఉదయ్‌శ్రీ, డాక్టర్ పి విజిత వ్యవహరించారు. కళాశాల అధ్యాపకులు భాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి నవీన్ సలహాదారులుగా వ్యవహరించారు. అధ్యాపకులు ఆర్ తేజోలత, హెచ్ రమేష్, మహమ్మద్ మౌలానా, టి అనిత, టి శ్రీను, కే లక్ష్మి, ఎస్ కే. షరీఫా, వి ఐలయ్య, ఎస్ రమేష్, పి రామచందర్, మహేందర్, పరమేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను డీఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

వార్షిక తనిఖీలలో భాగంగా కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి మహదేవపూర్ సర్కిల్ ఆఫీస్‌ను బుధవారం సందర్శించారు. సర్కిల్ ఆఫీస్‌లో ఉన్న ఫైల్స్, రికార్డ్స్ అన్నింటిని తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. సిబ్బందికి రికార్డ్స్, కేసుల పురోగతి విషయమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సీఐ రామచంద్రరావు, మహాదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

నవతెలంగాణ-టేకుమట్ల

భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామ పరిధిలో బుధవారం ఇసుక తీసుకెళ్లడానికి వస్తున్న ట్రాక్టర్ అతివేగంగా పచ్చి కారును ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది. రేగొండ మండలం నుండి కలికోట మానేరు వాగులో ఇసుక కోసం వస్తున్న ట్రాక్టర్ అదే సమయంలో గర్మిళ్లపల్లి నుండి టేకుమట్ల వైపుగా వస్తున్న కారును ఢీకొనడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఇరువురి వాహనాలు నుజ్జు నుజ్జు అయ్యాయి తీవ్ర గాయాలు కావడంతో 108అంబులెన్స్ సహాయంతో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు టేకుమట్ల ఎస్సై ప్రసాద్ తెలిపారు.

ఈనెల 6న లక్నవరం రబీ తైబందీ కరారు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 6న మండల కేంద్రంలోని రైతు వేదికలో లక్నావరం చెరువు రబీ తైబందీ సమావేశం నిర్వహించ తలపెట్టినట్లు లక్నవరం చెరువు ఏఈ ఉపేం దర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉపేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 6న ఉదయం 10.30గంటలకు గోవిందరావుపేట రైతు వేది కలో యాసంగి 2024-25 లక్నవరం కాలువలకు సంబంధించి తైబంది సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. గోవిందరావుపేట మండల ప్రజాప్రతినిదులు, రైతులు, సకాలంలో సమావేశానికి హాజరుకావాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-చిట్యాల

ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి గౌడ్ అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భూపాలపల్లి జయశంకర్ జిల్లా చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండలాలలో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ముఖ్యమంత్రి రేవంత్ మెడలు వంచేందుకు పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర,జిల్లా మండల ,నాయకులు మోరే రవీందర్ రెడ్డి చెవ్వ శేషగిరి గుర్రం నాగరాజు, తీగల జగ్గయ్య ,గుండ సురేష్, చెక్క నరసయ్య, సయ్యద్ గాలి ఫ్ మైదామ్ శ్రీకాంత్,గోపగని స్వామి, దుగ్యాల రామచందర్ మాచర్ల రఘు ,సదా సదానందం పాల్గొన్నారు.

టేకుమట్ల : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిపాలన పై నిరసనగా బుధవాకరం బేజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే.. ప్రజాధనంతో ప్రభుత్వ సంబురాలు చేసుకుంటోందన్నారు. వంద రోజుల్లో గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పి విఫలమైయ్యారన్నారు.తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం శిలాఫలకాలు వేసి అభివృద్ధి చేయడంలో విఫలం అయ్యాడన్నారు.

యువజన సంఘం అధ్యక్షులుగా కోయిల క్రాంతి

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులుగా కోయిల క్రాంతి ఎన్నికయ్యారు. గత నెలలో ఆన్లైన్లో యువజన సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మండలం నుండి ఐదుగురు పోటీ చేయగా నారాయణపురం గ్రామానికి చెందిన కోయిల క్రాంతికి 741 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి వీరు నాయక్ పై 217 ఓట్ల మెజార్టీతో క్రాంతి ఘనవిజయం సాధించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన క్రాంతికి మండలంలోని పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. తనకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా, మండల నాయకులకు క్రాంతి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నగేష్‌యాదవ్

నవతెలంగాణ-మహదేవపూర్

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మహాదేవపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన పర్శవేణి నగేష్ యాదవ్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్ర వెల్లి విలాస్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి డి శ్రీధర్ బాబుకు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబుకు, మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు నగేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

తోటి మిత్రుడి కుటుంబానికి రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో 1994-95 పదవ తరగతి బ్యాచ్ చేరాలు మృతిచెందాడు. వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మిత్ర బృందం రేగొండ మండలం రేపాక గ్రామంలో పరామర్శించారు. మిత్రులు కలిసి రూ.40వేల ఆర్థిక సహాయాన్ని రిటైర్డ్ ఉపాధ్యాయులు పగడాల ఐలయ్య చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తోటకూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి క్యాతం రాజేందర్ పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రామ ప్రధాన రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు, ఇటీవల రెండు మూడు యాక్సిడెంట్‌లు సైతం జరిగాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శీను బాబు ఆదేశాల మేరకు రోడ్డు పై ఏర్పడిన గుంతలను డిఎస్ఆర్ యాత్ నాచారం గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం పూడ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి చిన్న ముత్తయ్య, భానోత్ నాగేంద్రబాబు, దొగ్గేల సదానందం,బండారి క్రాంతి,ఇస్నపు అనిల్,దొగ్గేల యోగి, కన్నూరి అంజి,బూత్ కమిటీ అధ్యక్షులు కన్నూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొగ్గేల సంపత్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు

యువ వికాస్ విజయోత్సవ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన యువ వికాస్ నిరుద్యోగ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డ ముఖ్య అతిధులుగా సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య ఆధ్వర్యంలో యువ వికాస్ నిరుద్యోగ విజయోత్సవ సభకు భారీగా కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,యూత్ నాయకులు,మహిళ నాయకురాలు తరలివెళ్లారు.

సీఎం సభకు తరలిన సింగరేణి ఉద్యోగ అభ్యర్థులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

పెద్దపల్లి ముఖ్యమంత్రి సభకు బుధవారం భూపాలపల్లి ఏరియా నుండి 84 మంది సింగరేణి ఉద్యోగ అభ్యర్థులను బస్సులలో స్థానిక యాజమాన్యం తరలించింది. ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పచ్చ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. సింగరేణిలో ఉద్యోగ నియామక పత్రాలను 84 మంది పెద్దపల్లి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా అందుకోనున్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని ఎంజెఎఫ్ వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయించుమని బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు హన్మకొండ లోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున, ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా (ఎంజెఎఫ్) కమిటీ సభ్యులకు ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి, రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో (ఎంజెఎఫ్) మండల అధ్యక్షుడు సందెల రాజు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడెపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, ఎర్ర కుమార్, బొక్క రాజు,జన్ను అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

భూ తగదాలో వ్యక్తుల పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఆత్మకూరు పోలీసులు. ఎస్సై జే పరమేశ్వర్ కథనం ప్రకారం గుడెప్పడ్ గ్రామానికి చెందిన వంగర దుర్గ ప్రసాద్ తనకున్న ఇరవై గుంటల భూమిలో గుడెప్పహడ్ గ్రామంలో వరంగల్ మెయిన్ రోడ్ వెంబడి రేకుల షెడ్డు వేసుకున్నారు. దుర్గాప్రసాద్ బావ ఆయన అంకం మార్కండేయ పరకాల నివాసి మంగళవారం రాత్రి 10 సమయంలో దుర్గాప్రసాద్ వేసుకున్న రేకుల షెడ్డు నీ రేకులు కోసే బ్లేడ్లతో కూల్చి వేస్తుండగా అడ్డుకున్న దుర్గ ప్రసాద్ ఆయన అన్న అయిన వంగర రాజేంద్రప్రసాద్ లపై ఇనుప రాడు తో యాక్సిస్ బ్లేడ్ల తో మార్కండేయ దాడి చేశాడు. దీంతో దుర్గ ప్రసాద్ కు కంటిపై గాయం అయింది. రాజేంద్రప్రసాద్ కు తల పగిలి తీవ్ర రక్తస్రావం జరిగింది. మార్కండేయ తో తమకు ప్రాణభయం ఉందని కావున తమకు రక్షణ కల్పించాలని, మాపై దాడి చేసిన అతని పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దుర్గా ప్రసాద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు దేవర కార్తీక్



నవతెలంగాణ-ధర్మసాగర్

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ 9వ తరగతి విద్యార్థి దేవర కార్తీక్ ఎంపికైనట్లు ఎంఈఓ డాక్టర్ రామన్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో ని ప్రభుత్వ బాలుర పాఠశాలలో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.పాఠశాల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 17 విభాగంలో నిర్వహించబడిన సాఫ్ట్బాల్ పోటీలల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నిజామాబాదులో డిసెంబర్ 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీలల్లో పాల్గొంటారని చెప్పారు.జిల్లా స్థాయి లెవెల్లో ఈ పాఠశాల నుండి దేవర కార్తీక్ మంచి ప్రతిభను కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా శుభ పరిణామం అని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని, ఇలాంటి ప్రతిభ గలవారిని ప్రభుత్వం గుర్తిస్తుందనీ గుర్తు చేశారు. ఏది ఏమైనాప్పటికీ రాష్ట్రస్థాయి పోటీలకు కార్తీక్ ఎంపిక కావడంతో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు బి ప్రసన్న ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో దేవర కార్తీక్ అభినందించి,ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన పోలీస్ సిబ్బంది



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా పోలీస్ శాఖలో నూతనంగా సెలెక్ట్ అయి వచ్చిన ఐదుగురు పురుషులు, ఇద్దరు మహిళలు కానిస్టేబుల్ ఎస్సై జే పరమేశ్వరకు బుధవారం రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా వారందరి తో ఎస్సై సమావేశం నిర్వహించి...విధుల నియమ నిబంధనలు వివరించారు.. స్టేషన్కు వ చ్చే బాధితుల పట్ల ఎలా వ్యవహరించాలో తెలిపారు. నూతనంగా విధుల్లో చేరిన పోలీస్ వారిలో డి.కరణ్, ఇ.శ్రీకాంత్, ఎం.క్రాంతి కుమార్, కార్తిక్ రెడ్డి, అనిల్ రెడ్డి, రమ దేవి, ప్రవలీక లు ఉన్నారు. బుధవారం

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా సందీప్

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అ ధ్యక్షుడిగా తనుగుల సందీప్ భారీ మెజార్టీ తో గెలు పొందారు. ఇటీవల ఏఐసీసీ ఆదేశాల మేరకు మండల యూత్ అధ్యక్షుల ఎన్నికలు ఆన్లైన్ నిర్వహించగా తను గుల సందీప్ ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షు లుగా గెలుపొందారు. ఈ సందర్భంగా సందీప్ మా ట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన పరకాల ఎమ్మె ల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులకు తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన యువకుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గె లుపుతో బాధ్యత మరింత పెరిగిందని పార్టీ బలోపేతానికి సాయి శక్తుల కృషి చేస్తా నని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సందీప్ కు పలువురు కాంగ్రెస్ నాయకులు శు భాకాంక్షలు తెలిపారు.

విజేతలకు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అభినందన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

యుత్ కాంగ్రెస్ఎన్నికలలో గెలి చిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపి డిసిసి అధ్యక్షులు, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అభినందించారు. బుధవారం వారికి డిసిసి కా ర్యాలయంలో శాలువ కప్పి సన్మానించారు.జిల్లాయూత్ కాం గ్రెస్ అధ్యక్షులుగా బో నా సిక్రాంతి, జనగామ నియోజకవర్గం అధ్యక్షులుగా కర్క సంతోష్‌రెడ్డి, మార బోయిన ప్రకాష్‌యాదవ్, బచ్చన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లుగా ఎద్దు హరీష్‌ముదిరాజ్, నర్మెట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బుర్ర నరే ష్‌గౌడ్, తరిగొప్పుల మండల యూత్ అధ్యక్షులుగా అర్జుల అరుణ్ ఎన్నికయ్యారు.



పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై కలెక్టర్‌కు టీఎన్‌జీఓస్ వినతిపత్రం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులు వారి సమస్యలకు సంబం ధించి హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిధి లోని సమస్యలపై సానుకూ లంగా స్పందించడం జరిగింది.రాష్ట్ర స్థాయి సమస్యలను ప్రభుత్వానికి పంపి స్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్, టీఎన్జీఓ స్ బాధ్యులు కలెక్టర్ పుష్పగుచ్చం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్,సారంగపాణి,కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు అశోక్,కార్యదర్శి నరేష్,కోశాధికారి రాజు,కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు రఫీ, వెంకటేశం, శ్రీనివాస్, అర్కం శ్రీనివాస్, వేణుమాధవ్, యాదగిరి, వెంకన్న, కిషోర్, సతీష్, లావణ్య, జిల్లా టీఎన్జీఓస్ నేతలు భరత్, ఎర్రాప్రగడ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సెంటర్ల నిర్వాహకుల తీరుతో విక్రయాలకు ముందుకురాని రైతన్న







తాలు, మట్టిపేరుతో 41.200 కిలోలతూకం

మిగులు వడ్ల పైసలు ఎవరి ఖాతాల్లోకి

ప్రభుత్వాలు మారినా రైతు తలరాత మారడం లేదు

నవతెలంగాణ-వేలేరు

ఐకేపీ సెంటర్ల నిర్వాహకుల తీరుతో రైతులు ప్రభుత్వ దాన్యం కొనుగులుకేంద్రాలైన ఐకేపీ సెంటర్లలో దాన్యం విక్రయించడానికి ఆసక్తి చూపని పరిస్థితి ఉంది. వ్యవసాయ అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం ఈ సంవ త్సరం ఖరీఫ్ (వానాకాలం) సీజన్లో వేలేరు మండలంలో 11460 ఎకరా లలో వరి సాగు చేశారు. ఈ లెక్క ప్రకారం ఎకరానికి కనీసం15 క్వింటాళ్ల ధాన్యం దిగు బడి వచ్చిన 1,71 ,900 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చి ఉంటుంది. కానీ ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలకు 20536 క్వింటాళ్ల ధాన్యం విక్రయానికి వచ్చింది అంటే 11. 94% . దీన్నిబట్టి రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించడానికి ఆసక్తి చూపటం లేని పరిస్థితి కనిపిస్తుంది. ఇంకా సగం హార్వెస్ట్ కాలేదు అనుకున్నా 85950 క్వింటాళ్ల ధాన్యం హార్వెస్ట్ అయిన పరిస్థితి ఉంది. కానీ 20536 క్వింటాళ్ల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు విక్రయానికి తరలించారు. ఇలా చూసుకున్న 23.88% మాత్రమే కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించారు. దీన్ని బట్టి చూస్తే రైతులు ప్రభుత్వం కల్పించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించడంలో నిరాశక్తి చూపుతున్న పరిస్థితి కండ్లకు కట్టినట్లు కనబడుతుంది. ప్రభుత్వమేమో రైతు గిట్టుబాటు ధర లభించాలనే సదుద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఐకేపీ సెంటర్ల నిర్వాహకుల తీరుతో రైతులకు ఆసక్తి లేకుండా చేస్తున్న పరిస్థితి ఉంది. దీనికి కారణం ఎవరు? ప్రభుత్వమా? నిర్వాహకులా? అధికారులా ? లోపం ఎక్కడ ఉంది.

ఐకేపీ సెంటర్ మల్లికుదుర్ల

మండలంలోని మల్లికుదుర్ల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చూస్తే నిర్వాహకులు అలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది అరకిలోమీటర్ దూరంలో చినిగిపోయిన ధాన్యం కొనుగోలు కేంద్ర బ్యానర్ను ఏర్పాటు చేసి, అర కిలోమీటర్ అవుతల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో వసతులు కల్పించడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితి ఉంది. రైతుల పట్ల ఇలాంటి నిర్లక్ష్య వైఖరి అవలంబించడం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సరి అయింది కాదు. నిర్వాహకులతీరుతో రైతులు నష్టమైనా, కష్టమైనా, దాన్యం విక్రయానికి దళారి వ్యాపారులను ఆశ్రయిస్తూ రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నడిచే విధంగా కృషి చేసి రైతుకు మద్దతు ధర, గిట్టుబాటు ధర వచ్చే విధంగా అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం రైతుకు మేలు చేయాలనే సదుద్దేశంతో ఉన్నా కూడా నిర్వాహకుల తీరుతో రైతులు విక్రయించడానికి నిరాశక్తి చూపుతున్నారు.మండలంలో ఆరు ఐకెపి కేంద్రాలు ఒక పిఎసిఎస్ కేంద్రంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం వరకు 20336 క్వింటాళ్ల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రాగా 19031.20 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

మరొకకోణం ...

ప్రభుత్వాలు మారినా, పార్టీలు మారినా ఐకెపి సెంటర్లలలో రైతులను దోచు కునే తీరుమాత్రం మారడం లేదు. ఐకెపి సెంటర్ లలో అన్యాయం జరిగిందని ఏ అధికారికి చెప్పిన రైతు ను చిన్న చూపు చూస్తూ రైతును హేళన చేస్తున్నారని. మట్టిలో పండిన ధాన్యంను మట్టి పెరు చెప్పి, తాలు, మట్టి లేకున్నా రైతులను ఐకెపి సెంటర్‌లలో తూకంలో మట్టి పేరుతో 2 నుండి 3 కిలోలు అధికంగా జోకు తూ రైతుల వరి ధాన్యాన్ని మిల్లర్లు, లోకల్ గా ఉండే మెంబర్లుకలసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు ఆ ధాన్యంను వచ్చే డబ్బులను దోచుకుంటున్నారు. మరి ఆ మిగులు ధాన్యం ఎక్కడ, ఆ డబ్బులు ఎక్కడికి పోతున్నాయి. రైతుల దగ్గర తూకంలో ఎక్కువ పెట్టిన ధాన్యాన్ని ఎవరు మింగుతున్నారు. ఐకెపి సెంటర్ మెం బర్‌లా, లేక మిల్లు యజమానులా ? ఎవరి ఖాతాలోకి వెళుతున్నాయి. ప్రభుత్వం తాలు, మట్టిపేరుతో 40 .650 గ్రామాలు తూకం వేయమని చెప్పింది. కానీ 41 .200 గ్రాములు ఐకేపీ సెంటర్ మెంబర్ లు పెడుతూన్న, మిల్లు దగ్గరికి వెళ్లేట ప్పటికి ఒక బస్తాకు రెండు నుండి మూడు కిలోలు తీస్తున్నారు. ఆ తీసిన ధాన్యం ఎక్కడ పోతుంది ఆ ధాన్యం డబ్బులు ఎవరి ఖాతాలో పడుతున్నాయి. అధికారుల వాటా ఎంత, ఐకెపి మెంబర్ల వాటా ఎంత, మిల్లర్ వాటాఎంత? ఐకెపి సెంటర్ వలన లాభ పడ్డది ఎవరు? రైతాంగమా, ఇంకా మిగితా వారా ? మిగులు ధాన్యంను దోచుకుంటున్నదేవరు?మట్టి పేరుతో మాయ చేస్తున్నదెవరు....?

రైతుల నడ్డి విరుస్తున్న ఐకెపి సెంటర్‌లు..

ఐకేపీ సెంటర్లలలో రైతులు పండించిన పంటను రైతులు అమ్ముకొని నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయని,అలా జరగడం వలన రైతులు లాభాలు తెచ్చుకుంటారని ఐకెపి సెంటర్లను ప్రభుత్వం ప్రారంభించింది. కానీ గ్రామాలలో దళార్ల కంటే అద్వానంగా ఐకెపి సెంటర్లలలో తాలు, మట్టి పేరుతో రైతులను దోచుకుంటున్నారు. అందుకే ఎక్కువమొత్తంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు దాన్యం విక్రయించడానికి రాలేదని పలువురు రైతులు మండలవ్యాప్తంగా బాహాటంగా చర్చించుకుంటున్నారు. -

మిల్లర్ల యజమానుల దోపిడీకి అంతం లేదా....

ఐకెపి సెంటర్ల పుణ్యమా అని వడ్ల మిల్లు యజమానులకు మాత్రం మస్తుగా లాభాలను తెచ్చిపెడుతున్నా యి, మిల్లర్లు దోచుకోవడానికి ఏ అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఐకెపి సెంటర్ నుండి రోజు ఒక లారీ 500 బస్తాలు తెస్తుంది. అలాంటి లారీలో కొన్ని బస్తాల వడ్లు కొంచెం తాలు, మట్టి ఉందని చూపెట్టి ఆ 500 బస్తాల లారీలో ఒక్కో బస్తాకు రెండు నుండి మూడు కిలోలు వరకు వడ్లను తీస్తూ లారీ మొత్తంలో పది నుండి పదిహేను క్వింటాల్ వరకు వరి ధాన్యాన్ని తీసుకుంటున్నారు. ఈ ధాన్యం మొత్తం ఏ లెక్కలోకి వెళ్తుందో, దాన్యం ఎవరి లెక్కలో చేరుతున్నట్లు వీటికి చెందిన డబ్బులు ఎవరి అకౌంట్ లో పడుతున్నట్లు, తెలడం లేదని దీంతో చిన్నా చితకా రైతులు వారికి పండే నలభై, యాభై బస్తాలలో మూడు నాలుగు బస్తాలు మిల్లర్ యాజమానుల దోపిడీకి గుర వుతున్నా అడిగేనాదుడే లేకుండా పోయింది .

చోద్యం చూస్తున్న అధికారులు..

రైతుల కోసం రైతుల బాగుకోసం ప్రభుత్వం ఐకెపి సెంటర్ లు ఏర్పటు చేసింది. ప్రతి ఐకెపి సెంటర్ కు కొంత మంది మహిళా మెంబర్ లను ఉంచడం జరిగింది. ఐకెపి సెంటర్ల ద్వారా అత్యధికంగా నష్టపోయేది రైతులు మాత్రమే ఓ రైతు ఆవేదనతో చెబుతూ వీరికంటే కరాఖండిగా ఒకబస్తాకి గిన్నెవడ్లు తీస్తామని దోచుకునే దళారినయమని, అంతకంటే అధ్వానంగా అధికారులు, మిల్లర్ యాజ మానులు, ఐకెపి మెంబర్ లు కలసి గ్రామా లలో రైతులను దోచుకుంటున్నారని, ఏమైనా అంటే ధాన్యం ఐకెపి సెంటర్లలో మూలుగుతుందని అధికారులకు చెప్పుకున్నా పట్టించుకునే పరిస్థితిలేదు . ఎవరికి చెప్పిన బస్తాలల్లో ధాన్యం ఎక్కువ పోవడం మాత్రం ఆగడం లేదని దీనితో, ఏ రైతు భయంతో ఎవరకి చెప్పడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.


కొనుగోలు కేంద్రంలో తూకాలు లేవు





- **రైతులే వే బ్రిడ్జి వేసుకుంటున్న వైనం**
- **ప్రైవేటు వాహనాలలో మిల్లులకు దాన్యం తరలింపు**
- **రవాణా ఖర్చును తమకే చెల్లించాలని రైతుల డిమాండ్**





నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యాన్ని మధ్య దళారుల బెడద నుం డి కాపాడడానికి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండలం లోని ప్రగతి సింగారం గ్రామంలో ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, గత నెల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించిన రోజు బస్తా తూకం వేశారని, ఇప్పటివరకు తూకాలు లేవని రైతులు తెలపడం గమనార్హం. రైతులే గట్లకానిపర్తి గ్రామంలోని మల్లికార్జున్ రైస్ మిల్లు నుండి గన్ని సంచులు తెచ్చుకొని బస్తాలలో ధాన్యాన్ని నింపి ప్రైవేటు టాటా ఏసీ, ట్రాక్టర్లు, డీసీఎం వ్యాన్లలో లోడ్ చేసుకుని వేబ్రిడ్జి కాంటా వేసి రైస్ మిల్లులలో దిగుమతి చేస్తున్నారు. వే బ్రిడ్జి బిల్లులను కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు అప్పగిస్తున్నారు. రైతులు ధాన్యాన్ని తరలించడానికి టాటా ఏసీ వాహనానికి 2,000, ట్రాక్టర్కు 3,000, డీసీఎం వ్యాన్‌కు 4,500 చొప్పున చెల్లిస్తున్నట్లు రైతులు తెలిపారు. రవాణా ఖర్చులు తామే భరిస్తున్నామని, కొనుగోలు కేంద్రం నుండి ఒక్క లారీలో ధాన్యం ఎగుమతి చేయలేదని, రవాణా చార్జీలు తమకే చెల్లించాలని రైతులు మోరే రమేష్, మాదాసి సతీష్, గాదెం మహేందర్, చిలుకూరి లింగయ్య డిమాండ్ చేస్తున్నారు.

కొంతమంది రైతులు ధాన్యాన్ని గన్ని సంచులలోకి నింపుకొని కుట్లు వేసుకొని వాహనాలలో లోడ్ చేసుకుంటున్నామని తెలుపగా, మరి కొంతమంది రైతులు ధాన్యాన్ని నింపి కుట్టి వాహనాలలో లోడ్ చేసినందుకు హమలీలకు బస్తాకు 15 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నట్లు రైతులు తెలిపారు. వే బ్రిడ్జ్ బిల్లు మాత్రమే తమ వద్ద ఆధారం ఉందని, మరొక వే బ్రిడ్జి బిల్లుతోపాటు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను నిర్వాహకులకు అందజేస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకులు తమకు ఎలాంటి రసీదు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్ప టికైనా డిసిఓ అధికారులు స్పందించి ధాన్యం తరలిస్తున్న ట్రాన్స్పోర్ట్ డబ్బులను తమకే ఇప్పించాలని రైతులు వేడుకుంటున్నారు.ఇదే విషయమై కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరణ కోరగా 7 వేల గన్ని సంచులను రైతులకు పంపిణీ చేశా మని, తాము తూకం వేసిన ధాన్యానికి రసీదులు ఇస్తున్నామని, రైతులే ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తే రైతులే తమకు వే బ్రిడ్జి రశీదు అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌పోర్టు డబ్బుల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి : సీపీఐ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రైతు లకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్య వర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి అన్నారు. గోపాల్‌పూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెంది ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయుటకు రూ.10 వేల కోట్ల అవసరం ఉందని నేటికీ రూ.21వేల కోట్లు ఇప్పటికి విడుదల చేశారన్నారు. ఇంకా పూర్తి రుణమాఫీ చేయడానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయుటకు వేగవంతంగా కృషి చేయాల్సిందిగా, ఇళ్ల స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డ్ , అందజేయాలి అన్నారు. సంవత్సరం పూర్తి చేసుకునే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పోవుటకు ప్రయత్నం చేస్తున్నది అభినందన చాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని, పేర్కొన్నారు. ప్రజాపోరాటలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు ,జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, నాయకులు కర్రే లక్ష్మణ్, నిమ్మల మనోహర్, రాజమౌళి, రాజు, రవీందర్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారిగా కంపించిన భూమి

నవతెలంగాణ-నడికూడ

ఒక్కసారిగా భూమి కనిపించడంతో ప్రజలంతా ఏం జరుగుతుందో తెలియక ఆందోళనతో బయటకు పరుగులు తీశారు. బుధవారం ఉదయం 7-30 నిమిషాలకు ఒక్కసారిగా స్వల్ప భూ ప్రకంపనలు కొన్ని సెకండ్ల పాటు వచ్చాయి. దానితో ఇండ్లలో ఉన్న వస్తువులన్నీ కనిపించిపోయాయి ఒక్కసారిగా ప్రజలంతా భయాందోళనకు గురయ్యారు. ఏమి జరిగి ఉంటదని ప్రజలంతా దూర ప్రాంతాలలో ఉన్న వారి బంధువులకు, స్నేహితులకు ఫోన్లో చేసుకొని ఈ విషయంపై చర్చించుకున్నారు. అంతటా భూమి కనిపించడంతో భూ ప్రకంపనలు వచ్చినట్లు నిర్ధారించుకున్నారు. అదష్టవశాత్తు భూమి స్వల్పంగా కంపించడంతో ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఊపిరి పీల్చుకున్నారు. తెలుగు రాష్ట్రాలలో భూకంపం కారణంగా అంత పెద్దగా నష్టం జరిగే అవకాశాలు లేవని, ప్రజలు భయాందోళనకు గురి కావద్దని ఎన్ జి ఆర్ ఐ శాస్త్రవేత్త డాక్టర్ శేఖర్ వెల్లడించారు. అలాగే ప్రజలు సీదిలావస్థలో ఉన్న ఇండ్లలో, గోడలు పలుగులు చూపిన ఇండ్లలో ఉండరాదని హెచ్చరించారు.

ఆత్మకూరు : మండలంలో బుధవారం ఉదయం 7-25 గంటల నుండి 7-35 గంటల వరకు భూమి కంపించినట్లు ప్రజలు తెలిపారు. పలు సెక్షన్ల పాటు ఇంట్లో వస్తువులు ,కదలికలను చూసిన ఇంట్లో కుటుంబ సభ్యులు భయంతో ఉలిక్కిపడ్డారు. కండ్లు తెరిచి చూసేసరికి కొంత మంది ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీయడం చూసి గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. భూకంపం విషయం మండల వ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అంతే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు హైదారాబాద్ తో సహా పలు ప్రాంతాల్లో ఉన్న మిత్రులు, కుటుంబ సభ్యులు సోషల్ మీడియా, ఫోన్ సమాచారం ద్వారా తెలుసుకొని చర్చించుకోవడం కొసమెరుపు.

డ్రంక్ డ్రైవ్‌కేసులో ఒకరికి శిక్ష

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మద్యం సేవించి వాహనం నడుపుతూ కాజీపేట ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన ఓ వ్యక్తిని కోర్టులో హాజరుపరచగా ఒకరోజు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ పి.నాగబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నగరానికి చెందిన బర్కాడ్ హుగ్ లాజరస్ అనే వ్యక్తి మద్యం సేవించి ద్విచక్రవా వాహనం నడుపుతూ తిరుగుతున్నాడు. ఈ క్రమంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది లాజరస్‌ను ఆపి చెక్ చేయగా ఎక్కువ మొత్తంలో మద్యంసేవించినట్లు తేలడంతో రెండవ తరగతి కోర్టు న్యాయమూర్తి కె, రాజశేఖర్ రెడ్డి ఎదుట కాజీపేట్ ట్రాఫిక్ కోర్ట్ కానిస్టేబుల్ బి. కుమార్ హాజరు పర్చగా వాహనదారుడు సేవించిన మద్యం మోతాదును పరిశీలించిన న్యాయమూర్తి మద్యం సేవించి వాహనం నడపడాన్ని నేరంగా పరిగణిస్తూ సదరు వాహనదారుడను రెండు రోజులు సమాజసేవ చేయాల్సింది అని తీర్పు ఇవ్వడంతో. తీర్పును అనుసరించి స్థానిక కాజీపేట్ సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ఎదుట సదర్ వ్యక్తిని హాజరు పరిచారు.

ముగిసిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశవ్యాప్తంగా విద్యార్థుల అభ్యసన ఫలితాలు అభ్యసన స్థాయిలు ఏ వి ధంగా ఉన్నాయి తెలుసుకోవడం కోసం చేపట్టిన నాస్ సర్వే జిల్లాలో రాం డమైజేషన్లో ఎంపిక కాబడ్డ 73 పాఠశాలలు 88 తరగతులు(3,6,9) ఏ రకమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా పూర్తి చేయ డం జరిగింది అని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల ఆధారంగా విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపరచడం కోసం 2021నుండి తీవ్రమైన కృషి చేసి మూడు మాక్ టెస్టులు నిర్వాహనతో పాటు ఎస్సీఈఆర్టీ పరాక్ పేపర్‌ను విద్యార్థులతో సాధన చేయించారు. ఎస్‌సిఆర్‌టి వారు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక నిర్వహించి అన్ని పాఠశాలల్లో మెరుగైన ఫలితాల కోసం అహర్నిశలు పాటుపడ్డారనీ తెలిపారు. నాస్ సర్వే నిర్వహణలో భాగంగా డిస్టిక్ లెవెల్ కోఆర్డినేటర్ బాలాజీ, అసిస్టెంట్ డిస్టిక్ లెవెల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆజాద్ జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ విజయకుమారి, సదయ్య మహేష్ డి ఎల్ఎంటి పలు పాఠశాలను సందర్శించి పరిశీలించినట్టు తెలిపారు. ఈ సర్వేలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య 2226 కాగా ఉపాధ్యాయులు 286, హెచ్ఎంలు 73 పాల్గొన్నారు.

నవతెలంగాణ

9

మహబూబాబాద్

గురువారం డిసెంబర్ 5, 2024 www.navatelangana.com

అదనపు బస్సులను తెప్పించాలని ధర్నా

నవతెలంగాణ మహబూబాబాద్



మహబూబాబాద్ డిపోకు 20అదనపు బస్సులను తెప్పించి రద్దీని తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా చేపట్టారు.అనంతరం డిపోమేనేజర్ శివకుమార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల రద్దీ పెరిగి ప్రయాణికులు తీవ్రకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం నుండి అన్ని మండలాలను కలుపుతూ బస్సు సర్వీసులను వేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 9న బస్సు భవన్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ ఏజెన్సీ మండలాలకు, బయ్యారం మీదుగా గంగారం వరకు కొత్తగూడ వెళ్లే బస్సు గంగారం వరకు పొడిగించాలని కోరారు. మహబూబాబాద్ నుండి గూడూరు వయా పెనుగొండ మీదుగా బస్సులు నడపాలని ఆయన కోరారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు పూనం ప్రభాకర్, ముంజంపల్లి వీరన్న, బిళ్లకంటి సూర్యం, డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, పల్లెల పాపారావు, పైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, జక్కుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం పర్యటన

నవతెలంగాణ-మహబూబాబాద్

డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు బుధవారం జిల్లాలో పర్యటించారు. మొదట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఈ సీజన్‌లో వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను, అధికారులు చేపట్టిన సహాయక చర్యలను బృందం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ముంపు ప్రభావిత మండలాల్లో పంట నష్టంతో పాటు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాల వారీగా వివరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలను తెలిపారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలకు శాఖల వారీగా అప్రమత్తమై చేపట్టిన తక్షణ చర్యలు, వరదలు లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించిన విధానాలను జిల్లా అదనపు కలెక్టర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. వరదల సమయంలో సహాయక చర్యలను చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు, పుట్టీలు,పడవలు ఇతర పరికరాల గురించి తెలిపారు. వరదలు తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుద్ధ్య పనులు, పోలీసులు, వైద్యశాఖ తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ వివరించారు. వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాలను బందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మరిపెడ, డోర్నకల్, సీరోలు, చిన్నగూడురు, నెల్లికుదురు మండలాలలోని పలు



ప్రాంతాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బందంలో, ప్రవీణ్, రవి, కుషాగ్ర, ఐశ్వర్య, ప్రదీప్ కుమార్, వరుణ్ కాకుడే, సాయిబాబా, పాల్, ఐ షి ఉన్నారు. జిల్లా నుండి వారికి డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, ఏ.డి. సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.ఎ.ఓ విజయ కుమారి, డి.హెచ్.ఓ మరియన్న మండల అధికారులు, తదితరులు లైజన్ అధికారులు టీమ్ లీడర్లుగా వ్యవహరించారు.

మరిపెడ : ఆగస్టు, సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి రెండో విడత కేంద్ర రాష్ట్ర అధికార బృందం విస్తృతంగా పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో బుధవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. మండలంలోని ఎడ్జెర్ల, బాల్నిధర్మారం, సీతారాంతండా, పురుషోత్త మాయగూడెం ఆఖరి బ్రిడ్జి, గాలివారిగూడెం, అబ్బాయిపాలెం గ్రామాలలో ఒక బృందం పర్యటించగా, మరో బృందం చిన్నగూడూరు నుండి ఊల్లెపల్లి, భూక్య తండా, బీచు రాజు పల్లి, పురుషోత్తమాయగూడెం, తదితర ప్రాంతాలను సందర్శించారు.వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాలను బృందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మరిపెడ, డోర్నకల్, సీరోలు, మండలాలలోని పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బందంలో, ప్రవీణ్, రవి, కుషాగ్ర, ఐశ్వర్య, ప్రదీప్ కుమార్, వరుణ్ కాకుడే, ఐషి ఉన్నారు.

నెల్లికుదురు : మండలంలోని ఆలేరు రావిరాల గ్రామాలను సెంట్రల్ టీం సభ్యులు ప్రతిప్, కుశాగ్రి సందర్శించినట్లు మండల ప్రత్యేక అధికారి జినుగు మరియాన్న మండల తాసిల్దార్ కోడి చింతల రాజు తెలిపారు. బుధవారం ఇటీవల కురిసి నష్టపోయిన గ్రామాలను సందర్శించి నా అధికారులు నేటిపారుదల పంట నష్టం రోడ్లు, ఇండ్లు కూలి పై విద్యుత్తుతో ఇబ్బంది పడ్డ ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఆలేరు రావిరాల గ్రామాలను సందర్శించిన సెంట్రల్ టీమ్ అధికారులు ప్రదీప్, కుశాగ్రి లు సెంట్రల్ టీం సభ్యులు గ్రామాలను సందర్శించారు. వీరి వెంట తొర్రూర్ ఆర్డిఓ జి గణేష్ , తహసీల్దార్ కే రాజు, పంచాయతీ కార్యదర్శి అరుణ మండల వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు.

ఏజెన్సీపై పోలీసుల డేగ కన్ను



విస్తృతంగా వాహన తనిఖీలు..

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా నిఘా

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ సరిహద్దు మండలాలైన కొత్తగూడ, గంగారం పోలీసులు డేగ కన్ను వేశారు. మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఏజెన్సీ మండలాల్లో గంగారం, కొత్తగూడ, గూడూర్ మండలాల్లో గూడూరు సిఐ బాబురావు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. డిసెంబర్ 2నుంచి 8వరకు జరుగుతున్న మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలతో బుధవారం సీఐ బాబురావు నేతత్వంలో పటిష్టమైన భద్రత నిఘా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ బాబురావు మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలు సంఘవిద్రోహులు వారి కార్యకలాపాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, గుడుంబా లాంటి వాటి వాటికి బానిసకావొద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.



తిరుమలగండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ

గంగారం మండలంలోని తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్లను సీఐ బాబురావు అందజేశారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఏజెన్సీ యువతలో ఎంతోమంది మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం లేక, ఆర్థిక వెనుకబాటువల్ల వారు సరైన అవకాశాలను అందుకోలేకపోతున్నారన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నత అవకాశాలను పొందడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అనంతరం యువతతో వాలీబాల్ మ్యాచ్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు

సింగరేణి కాలరీస్ ఎస్సీ. ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి సింగరేణిలో గత కొన్ని ఏళ్లుగా ఉన్న 55 ఎస్సీ బ్యాక్ లాగ్ ప్రమోషన్లను ఇచ్చినందుకుగాను సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోస్తుల సంక్షేమ సంఘం భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ చక్రపాణి అసోసియేషన్ తరపున యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం పోరాట పటిమతో ఏప్రిల్ 2024 నుండి రావలసిన దాదాపు 55 ఎస్సీ బ్యాక్లాగ్ ప్రమోషన్స్ సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి ఎస్సీ ఎస్టీ కార్మికులకు అట్టి ప్రమోషన్లు సాధించడం జరిగిందన్నారు. కొన్ని కారణాలతో ఎస్సీ బ్యాక్లాగ్ ప్రమోషన్స్ ఇవ్వడంలో సింగరేణి యాజమాన్యం జాప్యం చేయడం వలన ఈ సమస్యలను ఎస్సీ కమిషన్, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్.ఎస్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, దానికి అనుగుణంగా సింగరేణి యాజమాన్యం వెంటనే భూపాలపల్లిలో ఉన్నటువంటి ఎస్సీ బ్యాక్లాగ్ ప్రమోషన్స్ ఇవ్వమని భూపాలపల్లి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు.ఏరియాలో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వడంలో అసోసియేషన్‌కు పూర్తి సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఐటీడీఏ ఏటూర్ నాగారం డిప్యూటీ డైరెక్టర్ పోచం

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని ఏటూర్ నాగారం డిప్యూటీ డైరెక్టర్ పోచం అన్నారు. బుధవారం మండలంలోని కొడిశల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనకి చేశారు. పాఠశాలలోని వసతి గహాన్ని, డైనింగ్ హాల్ ను, వంటరూమ్ ను, స్టోర్ రూమ్ ను పరిశీలించి వార్డెన్ కు తగు సూచనలు చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఎప్పటికప్పుడు వండిన వేడి, వేడి భోజనం అందించాలని, కిచెన్ షెడ్ నీటిగా ఉంచుకోవాలని సూచించారు. నాన్యమైన కూరగాయలు, వంట సరుకులు ఉపయోగించాలని,విద్యార్థులు ఎలాంటి జబ్బులకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు జ్వరం తో ఉన్నట్లయితే పీహెచ్సీకి తీసుకెళ్లాలని సూచించారు. విద్యార్థులకు నాన్యమైన విద్యా బోధన జరగాలని, వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని, పదవ తరగతిలో వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలని, స్థానిక ప్రధానోపాధ్యాయులు తోలేం. దేవదాస్ గారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు వార్డెన్ చందా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు అజ్మీరా రవీందర్, అలం జగపతి రావ్, దేవులా, అలెం అశోక్, మొగిలిపల్లి లక్ష్మయ్య చేలా. కష్టయ్య, సొలం సాంబయ్య, జిగట భాస్కర్, స్పోర్ట్స్ ఆఫీసర్, యాలం. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నైనాల పాఠశాలకు ఉపాధ్యాయుడిని కేటాయించడంలో ఎంఈవో నిర్లక్ష్యం

జిల్లా ఆదేశాలను బేఖాతరు చేసిన వైనం

డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

నైనాల ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి ఉన్నత చదువు కోసం వెళ్లడంతో ఖాళీగా ఉన్న స్థానంలో నూతన ఉపాధ్యాయుడిని కేటాయించి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజు జిల్లా కౌన్సిలర్ యాదగిరి ఎంఈఓను డిమాండ్ చేసినట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలోని ఎంపీ యుపిఎస్ నైనాల పాఠశాలలో విధులు నిర్వర్తించే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు జి రాజన్న ఉన్నత చదువులు బీఈడీ చేయడంలో కోసం డీఈవో ఉత్తర్వులు 3681/%రూ%3/2024 అనుసారంగా సెప్టెంబర్ నెల 24, 2024 తేదీన డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఎంపియుపిఎస్ నైనాల పాఠశాలలో మొత్తం 104 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అప్పటి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి వి .రాజేశ్వర్ సెప్టెంబర్ 21 2024 వ తేదీన ఉత్తర్వులు జారీ చేసి, వెంటనే మండలంలోని ఏదైనా పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుని యుపిఎస్ నైనాల పాఠశాలకు సర్దుబాటు చేసి పాఠశాల విద్యా బోధన సజావుగా జరిగేలా చూడాలని నెల్లికుదురు మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు అని తెలిపారు. ఈ విషయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏవి సంజీవరావు పలుమార్లు ఎంఈఓ దష్టికి తీసుకెళ్లి ఒక ఉపాధ్యాయుని సర్దుబాటు చేయగలరని కోరారు. అయినా డిసెంబర్ నెల వరకు కూడా ఉపాధ్యాయుని సర్దుబాటు చేయడం జరగలేదు. అత్యధిక విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న నైనాల పాఠశాలకు వెంటనే ఒక ఉపాధ్యాయుని సర్దుబాటు చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్షుడు రాజు , జిల్లా కౌన్సిలర్ పి యాదగిరి మండల విద్యాశాఖ అధికారిని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సెప్టెంబర్‌లో నైనాల పాఠశాలకు ఉపాధ్యాయుడిని కేటాయించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుడుని పాఠశాలకు కేటాయించకపోవడం విచారకరమని అన్నారు. ఎప్పటికైనా వెంటనే ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరినట్టు తెలిపారు.

నిద్రావస్థలో రక్షకభట నిలయం

కొనసాగుతున్న రేషన్ బియ్యం అక్రమ దందా

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని నిఘా వ్యవస్థ రోజురోజుకు కనుమరుగవుతుంది. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలకు కలగకుండా చూడాల్సిన స్థానిక ఎస్సై పట్టించుకోకపోవడం పట్ల మండలవ్యాప్తంగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో అక్రమంగా పిడిఎస్ బియ్యం, బెల్ట్ షాపుల మూడు పూలు ఆరు కాయలుగా వీరాజిల్లుతుండగా తమకేమీ పట్టనన్నట్టు పోలీస్ వ్యవ హారం ఉంది. మండల కేంద్ర ప్రధాన అడ్డగా రేషన్ బియ్యం తెల్లారుజాము కల్లా అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో నిఘా వ్యవస్థ గాడ నిద్రలో ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కానీ పట్టించుకోవాల్సిన పోలీసు శాఖ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండంలో ఆంతర్యమేమిటోనని ప్రజలు చర్చించుకోవడం విశేషం.

ముడుపులుకు తలొగ్గినట్టు...!?

అక్రమ బియ్యం రవాణా, యథేచ్చగా బెల్ట్ షాపుల నిర్వహణ వంటివి పట్టించుకోకపోవడం వల్ల రక్షక నిలయానికి ముడుపులు ముట్టినట్టేనని మండలంలోని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎక్కడా కూడా రాత్రి సమయంలో పోలీసు పెట్రోల్ చేయడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో మండలంలో అనేక మంది ఎస్సైలు పని చేసి క్రైమ్ కేసులు వంటివి నమోదు చేసి నేరస్తులకు కౌన్సిలింగ్ ఇప్పించేవారు. తద్వారా క్రైమ్ రేట్ పెరిగిన అదుపులో మండలం ఉండేదని ఒక వాదన. ఇదే క్రమంలో ఇక్కడ చేరిన ఎస్సై ప్రస్తుతం క్రైమ్‌కు సంబంధించిన కేసులు నమోదు కాకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల నిమిత్తం సదస్సులను ఏర్పాటు చేసి, నేరాలు, అక్రమ దందాలను, నియంత్రించాల్సిన ఆవశ్యకత పోలీసులకు ఉంటుంది. కానీ ఇవేమీ పట్టించుకోకుండా మిన్నకుండటం వల్ల నేరాలు, అక్రమాలు పెరిగే పరిస్థితి ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాబోయే సర్పంచ్, లోకల్ బాడీ ఎన్నికల్లో కు పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా ఎదుర్కోవాలి అంటే ఇప్పటి నుంచే గ్రామాల్లో బెల్ట్ షాపులు, వర్గ విభేదాలు, లేకుండా ఎప్పటికప్పుడు, రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు సదస్సులను ఏర్పాటు చేసి సమర్థవంతంగా పోలీస్ యంత్రాంగం పని చేస్తే ప్రజల హర్షించుకుంటారని చర్చ జరుగుతోంది.



పెట్రోలింగ్ లేక తాగుబోతుల భయం పెరుగుతోంది

గతంలో ఎస్సై ఉన్నప్పుడు మా గ్రామంలో పెట్రోలింగ్ చేసేది ప్రస్తుతం ఎస్ఐ మాత్రం పెట్రోలింగ్ చేయకపోవడం వల్ల రాత్రులు దొంగలు, తాగుబోతుల, భయం విపరీతంగా ఉన్నది.



శంకర్ (తుమ్మల చెరువుతండా గ్రామవాసి)

గ్రామంలో ప్రెటోలింగ్ చేయడం లేదు

గతంలో ఎన్నడు లేని విధంగా స్థానిక ఎస్సై పెట్రోలింగ్ చేయకపోవడం కారణంగా రేషన్ బియ్యం ఇచ్చిన రోజు నుంచి సుమారు వారం రోజుల వరకు ఇల్లు ఇల్లు తిరిగి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు, అదే కాకుండా మండల కేంద్రంలో యువత రాత్రులు మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో గుంపులు గుంపులుగా ఉండటం వల్ల రోడ్డుమీద వెళ్లే మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి స్థానిక ఎస్సై పై చర్య తీసుకుని సమస్యను పరిష్కరించాలి.



చిత్తారి సోమన్న (చిన్న గూడూరు గ్రామవాసి)



విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

బహుజన విప్లవ వీరుడు, గౌడ సంఘాలకు స్ఫూర్తి దాత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ట, స్థల సేకరణ అనుమతి ఇప్పించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని గౌడ సంఘాలు కలుపుకొని బుధవారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, మున్సిపల్ సీపీఎం ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి, మరియు మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లను కలిసి వినతిపత్రం సమర్పించారు. మహబూబాబాద్ పట్టణంలో గల కురవి గేట్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జేరి పోతుల వెంకన్నగౌడ్, గౌడ సంఘాల కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్, గీతా పనివారల సంఘం అధ్యక్షులు నక్క నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

నవతెలంగాణ-గార్ల

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత,ప్రజలు పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని గోపాలపురం జడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో సైబర్ జాగృతిలో భాగంగా బుధవారం పోలీసు శాఖ అధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకుండ సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అలాంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ వద్దన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది బిక్షం,రామ నర్సయ్య,వెంకట ప్రసాద్,వి. రాము, శ్రీను, పాఠశాల హెచ్‌యం యం.రామచంద్రు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రాజీవ్‌నాయుడు

నవతెలంగాణ-గార్ల



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అందనాల రాజీవ్ నాయుడు బుధవారం ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ సంస్థ గత ఆన్‌లైన్ ఎన్నికలలో మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెళ్లగూడెంకు చెందిన రాజీవ్‌నాయుడు 746ఓట్లతో విజయం సాధించారు. మండల వ్యాప్తంగా నలుగురు పోటీ చేయగా మాలోత్ రంజీత్‌కు 149, గంగావత్ అశోక్ 23, గుడి చూట్టూ నాగేంద్ర బాబు (నవీన్) 72 ఓట్లు వచ్చినట్లు ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికకు ఓట్లు యువతి, యువకులకు,సహకరించిన మండల,గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

నవ తెలంగాణ-బయ్యారం

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం మరియు గిరిజన భవన నిర్మాణానికి 20గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ సేవాలాల్ సేన మండల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర నాయకులు అజ్మీర సునీల్ నాయక్, మండల మాజీ అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న, జిల్లా నాయకుడు రమేష్, మాజీ ఎంపీటీసీ మంగీలాల్, రేవంత్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల ఆర్థికసాయం

నవతెలంగాణ-బయ్యారం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గంధంపల్లి నివాసి సంద్ర ఉపేందర్ కుటుంబాన్ని బుధవారం మండల ఉపాధ్యాయుల సంఘ నాయకులు పరామర్శించి రూ. 22,700 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు మండల అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడారు.కార్యక్రమంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు భద్రు, బిచ్చ, రూప్ల, రవి, వీరన్న, దస్తగిరి, కృష్ణ, ఆవునూరి రవి, శ్రీకాంత్, బావుసింగ్, రాము, రాజా, రాంజీ, రవీందర్‌రావు, కిషన్, సత్యనారాయణ సింగ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ ములుగు మండల నూతన కమిటీ ఎన్నిక

మండల శాఖ అధ్యక్షులుగా జి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శిగా కె శివరాం

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ ములుగు మండల మహాసభ బుదవారం జరిగినది .ఈ సమావేశంలో నూతన కార్యవర్గమును ఎన్నుకోన్నారు. అందులో టిఎస్ యుటిఎఫ్ ములుగు మండల శాఖ అధ్యక్షులుగా జి తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా ఎం హనుమంతరావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా పి హేమలత , ప్రధాన కార్యదర్శిగా కే శివరాం, కోశాధికారిగా ఈ మల్లయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సిహెచ్ సాంబమూర్తి ,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా జె వెంకటస్వామి, కార్యదర్శులుగా ఎండి ఆయెజ్ ఖాన్ ,జె .భారతి, తోట చంద్రమౌళి ,యాదగిరి లను కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకోన్నారు. ఈ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవ రెడ్డి హాజరైనారు.వారి సమావేశము ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.